సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

16 ఆగస్టు 2017 బుధవారం
సంపుటి : 20
సంచిక : 19

www.leaderepaper.com | ఎడిటర్ : వి.వి.రమణమూర్తి | 8 పేజీలు | వెల : రూ. 2.00 | Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad


కృష్ణాష్టమి వేడుకలు
3లో

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్లపక్షం

తిది : నవమి మ॥ 3-19 వరకు
నక్షత్రం : రోహిణి రా॥ 12-51 వరకు
వర్జ్యం : సా॥ 5-25 నుండి 6-54 వరకు
దు.ము : ప 11-32 నుండి 12-28 వరకు
రాహుకాలం : ప 11-57 నుండి 1-38 వరకు

రాజీ పడేదిలేదు


నిజాయితీపరుల దేశమిది

అక్రమార్కులకు చోటులేదు

అవినీతి, నల్లధనంపై పోరు ఆగదు

పంద్రాగస్టు వేడుకల్లో ప్రధాని





దిల్లీ: దేశ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో స్వాతంత్ర్య సమయంలో ప్రాణాలర్పించిన మహనీయులను అందరూ స్మరించుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దిల్లీలో ఎర్రకోటలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ' దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. రాముడు, కృష్ణుడు ఆదర్శ పురుషులు. ఆలమందను కాపాడేందుకు శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తాడు. పరిపానల అంటే ఇలా ఉండాలి అని రాముడు ఆచరించి చూపాడు. 125 కోట్ల మంది భారతీయులందరం ఒక్కటై కొత్త సంకల్పంతో ఏదైనా సాధించగలం. 21వ శతాబ్దంలో జన్మించిన నవ యువకులకు ఈ జనవరి 1 కొత్త అవకాశాన్ని ఇస్తోంది. ఈ శతాబ్దిలో జన్మించిన యువత

మిగతా 2లో ▶

అగ్రస్థానంలో నవ్యాంధ్ర

స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పెంచుతాం

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

తిరుపతిలో జెండావిష్కరణ చేసిన చంద్రబాబు



తిరుపతి : దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతిలోని తారకరామ మైదానంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవ్యాంధ్ర ఏర్పడిన నాటి నుంచి ఒక్కో ఏడాది ఒక్కో జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ విధానం లేదని పేర్కొన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో ఈ వేడుకలు నిర్వహించడం గర్వకారణమని ఆయన అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'మన రాష్ట్రంలో మానవ వనరులకు కొదవ లేదు. నవ్యాంధ్రప్రదేశ్ను దేశంలోనే తొలి స్థానంలో నిలిపేందుకు మనందరం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'తిరుపతి నాకు జన్మనిస్తే వెంకటేశ్వరస్వామి పునర్జన్మ ఇచ్చారు. అలిపిరిలో

మిగతా 2లో ▶

నంద్యాలలో వైఎస్ జగన్ రోడ్ షో


నంద్యాల: ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పడుతున్నారు. ఈ ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన ప్రచారాన్ని తిరిగి ప్రారంభించారు. ఏడో రోజు ప్రచారంలో భాగంగా రోడ్ షో గాంధీనగర్కు చేరుకుంది. పార్టీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా భారీ ఎత్తున్న హాజరైన జన సందోహంను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.



మీరు జెండా ఎగురవేయొద్దు

ఆర్ఎస్ఎస్ చీఫ్పై కేరళలో కలెక్టర్ ఆంక్షలు

త్రోసిపుచ్చి ఆవిష్కరణ చేసిన భగవత్



న్యూఢిల్లీ: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అధికారుల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ కేరళలోని ఓ స్కూల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. రాజకీయ నేతలు పాఠశాలలో జెండాను ఎగురవేయరాదని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినా ఆయన ఖాతరు చేయలేదు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా మంగళవారం పలక్కాడ్ జిల్లాలోని ఓ పాఠశాలలో మోహన్ భగవత్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో రాజకీయ నేతలు జెండా ఎగురవేయడం సరికాదని, స్కూల్ అధికారులు, ప్రజా ప్రతినిధులను మాత్రమే ఇందుకు అనుమతిస్తామని పలక్కాడ్ జిల్లా కలెక్టర్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కేరళ ప్రభుత్వ చర్యపై ఆర్ఎస్ఎస్, బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. అధికారుల తీరును తీవ్రంగా తప్పుపట్టాయి. రాష్ట్రంలో వామపక్షాలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ ఘటన దుమారం రేపుతున్నది.

కలలు సాకారం చేస్తాం



హోంమంత్రి చినరాజప్ప

పోలీస్ బ్యారెక్స్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



3లో

'బ్లూవేల్ గేమ్' లింకుల్ని తీసేయండి

ఇంటర్నెట్ సంస్థలకు కేంద్రం లేఖ

దిల్లీ: అమాయక పిల్లల్ని బలితీసుకుంటున్న 'బ్లూవేల్ ఛాలెంజ్' గేమ్కు సంబంధించిన లింకుల్ని తొలగించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఇంటర్నెట్ దిగ్గజ సంస్థలను కోరింది. ఈ మేరకు ప్రముఖ సెర్చింజన్ గూగుల్, మైక్రోసాఫ్ట్, యాహూ, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్లకు కేంద్ర ఐటీ శాఖ ఓ లేఖ రాసింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలను వణికిస్తున్న ఈ డేంజర్ గేమ్తో ఇప్పటికే చాలా



మంది పిల్లలు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా భారత్లో పశ్చిమ మిడ్నపూర్, ముంబయిలోనూ ఈ మ ృత్యుక్రీడ పంజా విసరడంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. బ్లూవేల్ ఛాలెంజింగ్ గేమ్తో భారత్లో పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ ఆ గేమ్కు సంబంధించిన అన్ని లింక్లను తక్షణమే తొలగించాలని ఐటీ మంత్రిత్వశాఖ ఈ నెల 11న లేఖ రాసింది. 2013లో రష్యాలో ప్రారంభమైన ఈ బ్లూవేల్ ఛాలెంజ్.. ఓ సైకో గేమ్ 50 రోజులపాటు రోజుకో టాస్క్ ఇచ్చి చేయాలని చెబుతారు. మెల్లగా పిల్లలను లొంగదీసుకొని చిన్న చిన్న పనులు అప్పగిస్తారు.

వరదల్లోనూ ఉప్పొంగిన దేశభక్తి

విషాదంలోనూ అస్సాంలో ఘనంగా జెండాపండగ



గువాహటి: ఒకవైపు విషాదం మరోవైపు జాతీయతా స్ఫూర్తి.. వరదలు ముంచెత్తిన అసోంలో ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యమిది. భారీ వరదలు అసోంను అతలాకుతలం చేసినా ఆ రాష్ట్రంలో స్వాత్రంత్య దినోత్సవ సూర్తీ చెక్కుచెదరలేదు. చుట్టూ మూగిన నీళ్లలోనూ, పుట్టెడు కష్టాల్లోనూ వీలున్న చోట జాతీయజెండాలు ఎగురవేసి అసోం ప్రజలు తమ దేశభక్తిని చాటుకుంటున్నారు. పెద్ద ఎత్తున వరదనీళ్లు మూగిన ఓ స్కూల్ ఎదుట చిన్నారులు పీకల్లోతు నీళ్లలో నిలబడి జెండాకు సెల్యూట్ చేస్తున్న ఫొటోను నెటిజన్లను కదిలిస్తున్నది. వరదల్లోనూ వెనుకంజ వేయకుండా వినూత్నరీతిలో జెండాపండుగ చేసుకున్న అసోం వాసులు ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఒకరు ఇంటిపైకప్పు మీద జెండా ఎగురవేస్తే.. మరికొన్నిచోట్ల పడవలో నిలబడే ప్రజలకు ముvvన్నెల జెండాలను ఆవిష్కరించారు. పుట్టెడు దుఃఖంలోనూ జాతీయతా స్ఫూర్తి కొరవడలేదని చాటుతున్నారు.

జగమేమాయ!



మోదీకేమోగానీ.. సార్కు ముందస్తు అచ్చిరాదుకదా.. ఏమౌతుందోననని భయంగా వుంది.. !

4లో
స్వాతంత్ర్య పోరాటంలో గొప్ప లక్ష్యాలు

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

- మేనేజ్‌మెంట్

సీనియర్ నటుడు షణ్ముగ సుందరం మృతి



కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కోలీవుడ్ సీనియర్ నటుడు షణ్ముగ సుందరం (77) మంగళవారం ఉదయం కన్నుమూశారు. సాలిగ్రామంలోని తన ఇంట్లో ఆయన తుది శ్వాస విడిచారు. నాటకాల్లో హిట్లర్ పాత్రలో ఆయన నటన చూసిన శివాజీ గణేషన్ ఆయనకు సినీ రంగంలో అవకాశం ఇచ్చారు. 1963లో రిలీజ్ అయిన రథ తిలగం సినిమాతో వెండితెరకు పరిచయం అయిన సుందరం క్యారెక్టర్ ఆర్టిస్ట్ స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. శింబు హీరోగా తెరకెక్కిన అన్బానవన్ అసరధవన్ అదంగధవన్ ఆయన చివరి చిత్రం. నటి రాధిక శరత్ కుమార్ నటించిన నిర్మించిన అన్నామలై, సెల్వి లాంటి సీరియల్స్ లోనూ నటించారు సుందరం.

అగ్రస్థానంలో నవ్యాంధ్ర

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన దాడి నుంచి ఆయనే నన్ను కాపాడారు. ప్రజలకు మరింత కాలం సేవ చేసే అదృష్టాన్ని ప్రసాదించారు. ప్రజాస్వామ్య దేశంలో సామాన్యులు సైతం అత్యున్నత పదవులు అధిరోహించవచ్చు. దీనికి ఎన్టీఆర్, మోదీ లాంటి వారే పెద్ద ఉదాహరణ. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మోదీ ఇప్పుడు ప్రపంచం మెచ్చే ప్రధాని అయ్యారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'భారతదేశాన్ని ఒకే పటంపైకి తీసుకొచ్చిన ఘనత వల్లభాయ్ పటేల్‌ది. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్‌వర్ల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారు. ఆయన్ని తలుచుకుంటే ఇప్పటికీ ఆవేశం వస్తుంది. జాతీయ పతాకానికి నాంది పలికిన పింగళి వెంకయ్య ఆక్కడివారే కావడం గర్వ కారణం. ఇలాంటి మహనీయులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.



ఎన్‌డీపీ జంక్షన్ వద్ద సెవెన్ బిర్యానీస్ ప్రారంభం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు, పద్మశ్రీ, కూటికుప్పల సూర్యారావు లాంఛనంగా ప్రారంభించారు.

వానప్రస్థానము వృద్ధ ఆశ్రమములో అనిత సందడి ..



ఎస్‌పీఈ, న్యూస్‌లీడర్ : స్థానిక జీవీఎంసీ 37 వార్డు పట్టాభిరెడ్డి గార్డెన్స్ కుర్మరాడ లో గల వానప్రస్థానము వృద్ధ ఆశ్రమములో లో ప్రముఖ టివి సీరియల్ ఆరిటిస్ట్ అనిత నాయుడు మంగళవారం సేవ సందడి చేసారు. ప్రముఖ జర్నలిస్ట్ డివి సత్యనారాయణ ,జి జడ్ యెస్ సునీల్ కుమార్ ఆధ్వర్యములో ఆశ్రమానికి తీసుకు వచ్చి ఆమే జన్మ దినం సందర్భముగా కేక్ కట్ చేయించి వృద్దులకు అన్నదానం చేసారు .తదనంతరం ఆమే మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం రోజున ఈ విధముగా వృద్దులు మహిళలు తో కలసి నా జన్మదినం జరుపుకొనడం చాలా ఆనందదాయకం అన్నారు .నాకు పెద్దల పట్ల గౌరవం ,విజనత కలిగి ఉన్నదాన్ని అనీ ప్రతి యేటా నా జన్మదినం రోజున సేవ కార్యక్రమములు చేస్తుంటా అని అన్నారు .తదనంతరం వృద్దుల కు ఆశీస్సులు తీసుకున్నారు .

రాజీ పడేదిలేదు

(మొదటిపేజీ తరువాయి)

మొదటిసారి ఓటుహక్కు సాధించుకోబోతోంది. దేశ ప్రగతిని కొత్త దిశగా నడిపించే అవకాశం యువతకు వస్తోంది. దేశ యువత నిరాశ నిస్పృహ లను వీడి మ ముందుకు నడవాలి. కొత్త సంకల్పంతో దూసుకుపోవాలి.' అని ప్రధాని పిలుపునిచ్చారు.

' ఈ దేశం నిజాయతీపరులది. ఇందులో అక్రమార్కులకు చోటు లేదు. బినామీ ఆస్తుల చట్టాన్ని తీసుకొచ్చి రూ.800 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నాం. సముద్రం, సరిహద్దు, సైబర్ ఏ విషయం లోనైనా రాజీపడే ప్రసక్తే లేదు. జీఎస్టీని తీసుకొచ్చి సహకార వ్యవస్థకు జవసత్వాలు అందించాం. జీఎస్టీని ఇంత తక్కువ సమయంలో ఎలా అమలు చేశారని ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ దేశంలో నిబద్ధత, సాంకేతికతలతో ఉన్న నైపుణ్యత జీఎస్టీని సుసాధ్యం చేసింది. దేశంలోని నలుమూలలకు విద్యుత్ వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇంటింటికీ గ్యాస్ పొయ్యిల ద్వారా కోట్లది పేద మహిళలకు పొగ నుంచి విముక్తి కలిగించాం. ప్రభుత్వ వ్యవహారాలను సులభతరం చేసే కార్యక్రమంలో వేగం పుంజుకున్నాం. ప్రభుత్వ నిబం ధనల బంధనాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించే ప్రయత్నం కొనసాగుతోంది. ఎంతో కాలంగా పెండిం గ్‌లో ఉన్న ఓఆర్‌ఓపీని అమల్లోకి తెచ్చాం. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వంలో కలిసి అక్కడి ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. కశ్మీర్ అభివృద్ధి, ప్రజల ప్రయోజనా లను కాపాడేందుకు ఈ దేశం కట్టుబడి ఉంది. కొన్ని సమస్యలు ఆరోపణలు, తుపాకులతో పరిష్కారం కావు. ప్రజలు ఒకరికొకరు మమేకమైనప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజలంతా భుజం భుజం కలిపినప్పుడే శత్రువును సమర్థంగా ఎదుర్కోగలం'. ' దేశంలో వేగవంతమైన చర్యలకు శ్రీకారం చుడుతు న్నాం. 9 నెలల్లో శుక్రగ్రహానికి చేరినవాళ్లం.. 70 కిలోమీటర్ల రైల్వేలైన్ వేయడానికి 42ఏళ్లు పట్టింది. ఇలాంటి పరిస్థితులు మార్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాలకు మరింత ఆర్థిక సౌలభ్యాన్ని కల్పించి వేగవంతమైన అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఉదయ్ పథకం ద్వారా రాష్ట్రాలకు జవసత్వాలు చేకూర్చాం. అప్పుల్లో మునిగి ఉన్న విద్యుత్ ఉత్పాదక సంస్థలకు కొత్త ఊపిరి అందించాం. అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే ప్రజలెప్పుడూ వెనకడుగు వేయరు. గ్యాస్ రాయితీ వదులుకోమన్నా.. నోట్ల రద్దు చేసినా జనం అండగా నిలిచారు. జీఎస్టీ వంటి బృహత్తర కార్యక్రమానికి ప్రజలు వెన్నంటి నిలిచారు. రైతులకు సాగునీరు ఇస్తే బంగారం పండిస్తారు. ప్రధానమంత్రి కృషి యోజన ద్వారా రైతులకు సాగు నీరందించే కార్యక్రమం వేగవంతం చేస్తున్నాం. మార్కెట్ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు కొత్త విధానాలతో ముందు కొస్తున్నాం సప్లాల్లో ఉన్న అన్నదాతలను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నాం. అప్పుల్లో కూరుకుపోయిన రైతన్నకు చేయి అందించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తోంది. యువత ఆర్థిక సాయమందిస్తే ఉద్యోగం కోసం ఎదురు చూడరు.. కొత్త ఉద్యోగాలు సృష్టిస్తారు. ముద్ర యోజన ద్వారా అనేక మంది యువత కొత్త ఉద్యోగాలు సృష్టించారు.' అని మోదీ పేర్కొన్నారు.

కణితి మార్కెట్లో షరామామూలే..!



గాజువాక, న్యూస్‌లీడర్ : కణితి రోడ్డులో పెరిగి పోతున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్డు ప్రక్కన చిరువ్యాపారులు చేస్తున్న వారిని తరలించాలనే లక్ష్యంతో జీవియంసి జోన్–5 కమీషనర్ ఆర్ సోమన్నారాయణ ప్రయత్నాలు ముమ్మరం చేసారు. రోడ్డు ప్రక్కన కూరగాయలు, తదితర వస్తువులు అమ్ముకునే చిరువ్యాపారులకు జింక్ గేటు వద్ద ప్రహరీగోడను ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేసే వారిని అదే ప్రాంతంలో వ్యాపారాలు కొనసాగింప చెయ్యాలనే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం బెడిసి కొట్టిందనే చెప్పాలి. గత వారం రోజుల నుండి చేపట్టిన కార్యక్రమాలు వృధాప్రయాసగానే మిగిలాయనేది గాజువాక ప్రజలు వాదన. గత వారం క్రితం కణితి రోడ్డులో రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారులను జింక్ గేటు వద్ద ప్లాట్ ఫారం ఏర్పాటు చేసిన జీవియంసి సిబ్బంది దానికి మార్కింగ్‌ను సైతం ఏర్పాటు చేసారు. ఈ లోగా రాజకీయనేతలు రంగప్రవేశం చేసి చిరువ్యాపారుల తరుపున గొంతెమ్మ కోర్కెలు కోరడని దానికి జెడ్సి చేసేదీ లేక వెనుదిరి గారని వ్యాపారులు తెలియ జేస్తున్నారు. జింక్ గేటు వద్ద జివియంసి ఏర్పాటు చేసిన స్టాల్స్ మార్కిం గ్‌లో వాహనాలు పార్కిం గ్‌కు స్థానిక వాహనదారులు వాడుకుంటున్న వైనంతో ప్రజలు నవ్వుకుంటున్నారు. కణితి రోడ్డులో పెరిగిన ట్రాఫిక్ సమస్యలు తీర్చాల్సిన అధికారులు నిర్లక్ష్య దోరణి కారణంగా వాహనదార రులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా కణితి రోడ్ ట్రాఫిక్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకున్న సమస్యలను తీరుస్తారని ఆశిద్దాం..!

జెడ్సీ సోమన్నారాయణ వివరణ...

గత రెండు రోజులుగా సెలవు కావడంతో కణితి రోడ్డులో చిరువ్యాపారులను తరలించే కార్యక్రమానికి కొంత సమయం వృధా అయిన మాట వాస్తవమేనని జెడ్సి తెలిపారు. నెల రోజుల్లో అన్ని సమస్యలకూ పరిష్కారం కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపు 20 ఏళ్ళ నాటి సమస్యను ఒక్క రోజులో పరిష్కరించడం సాధ్యం కాదని, త్వరలో కణితి రోడ్డులో రోడ్డు ప్రక్కన చేస్తున్న చిరువ్యాపారులను జింక్ గేటు వద్దకు పూర్తి స్థాయిలో తరలించి తీరుతామని, ప్రజలు ఆపోహలు చెందనవసరం లేదని ఆయన సూచించారు. తోపుడు బళ్ళ వ్యాపారులు ఒకే చోట వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఉడాకాలనీకి వెళ్లే రహదారిలో ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు, మరో చోట ఫుడ్ పార్కుగా ఫాస్ట్ ఫుడ్ అమ్మే చిరు వ్యాపారులకు స్థలాన్ని కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలు

2వేల అడుగుల భారీ జాతీయ జెండా ప్రదర్శన



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడల ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయల్లోను, పోలీస్‌స్టేషన్లలోను, పాఠశాలల్లోను, జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డికిరణ్ ఆధ్వర్యంలో 2వేల భారీ జాతీయ జెండాను గోపాలపట్నం నుండి ఎన్‌ఏడీ వరు ప్రదర్శన చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ఎందరో చరిత్రకారుల ప్రాణత్యాగ ఫలితమే ఈస్వాతంత్ర్య దినోత్సవమన్నారు. భారతదేశ పౌరులకు దేశభక్తి పెంపొందించుకునేకే ఈ భారీ జాతీయ జెండా ప్రదర్శనన్నారు. ఎంతోమంది ఈ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. జాతీయజెండా భారీ ఊరేగింపు ముందు గుర్రాలమీద జాతీయ జెండాను ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గంలో నున్న వార్డు అధ్యక్షులు జయ్యని శ్రీధర్, చుక్కా ప్రసాదరెడ్డి, గొర్లెనాయకలిబింది బద్రినాథ్, గులివిందలక్రిష్ణ, రామ్మోహన్‌రెడ్డి, ఆదారి శ్రీను, వాణి, నానాజీ, కార్యదర్శి ఆళ్లసైదిరాజు, సతీష్, వందలాదిమంది వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం...

గాజువాక, న్యూస్‌లీడర్ : ఎంతో మంది పితామహుల త్యాగ ఫలాలే దేశానికి స్వాతంత్ర్యం అని ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉరుకూటి అప్పలనాయుడు ఆధ్వర్యంలో పాత గాజువాక కూడలి వద్ద రాజీవ్ మార్గ్ కూడలి వద్ద జాతీయ జెండాను రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడారు. దేశం కోసం అనేక మంది ప్రాణాలను త్యాగం చేసారని గుర్తు చేసారు. దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, దివంగత రాజీవ్ గాంధీ, నెహ్రూ, లాంటి మహనేతలు దేశ ప్రగతికి చక్కని పునాదులు వేసారని ఆయన తెలిపారు. మానవ జాతి ఉన్నంత వరకూ మహాత్మాగాంధీని గుర్తుంచుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు, బెల్ ఇంటక్ కార్మిక నాయకులు, జనరల్ సెక్రెటరీ ఉరుకూటి బాబూరావు, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వినాయకచవితిని పురస్కరించుకొని మట్టి వినాయకులను, ప్రత పుస్తకాలను పంపిణీ చేస్తున్న స్వాతీ ప్రమోటర్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి



స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకొని చిన్నారులకు పుస్తక సామాగ్రి పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కెవిఆర్ ట్రస్ట్ కందుల నాగరాజు తదితరులు



ఆగస్టు 15 సందర్భంగా చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు ఎర్రబిల్లి ప్రభాకర్ తదితరులు

త్యాగధనుల కలలు సాకారం చేద్దాం


పొదుపు సంఘాలకు చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్


వెన్నలపాలెం సర్పంచ్‌కు అవార్డు అందజేస్తున్న డిప్యూటీ సీఎం

- దేశాభివృద్ధికి పాటుపడుదాం
- అంతా కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చినరాజప్ప


డిప్యూటీ సీఎం టోకే అందజేస్తున్న జేసీపీ


కేంద్రకారాగారంలో జెండా వందనం చేస్తున్న డీఐజీ శ్రీనివాస్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: " ఎందరో దేశభక్తులు, మహావీరుల త్యాగాల ఫలితంగా మనదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవిర్భవించింది, అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. అ త్యాగధనుల కలలు సాకారం చేయడానికి మన వంతు బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తిస్తూ రాష్ట్రాభివృద్ధికి, తద్వారా దేశాభివృద్ధికి పునరంకితమవుదాం." అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి చినరాజప్ప జాతీయజెండాను ఎగురవేసి, వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ ఆఫ్ డెస్టినీగా, స్మార్ట్ సిటీగా, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖ దినదినాభివృద్ధి చెందుతూ దేశానికే తలమానికంగా నిలుస్తోందన్నారు. అనేక అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలుస్తూ ప్రపంచాన్నే ఆకర్షిస్తోందన్నారు. అందరం కలిసి జిల్లా అభివృద్ధికి సమిష్టికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు.

వ్యవసాయం...
సాగునీటి సౌకర్యాలను మెరుగుపర్చడం ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చాలనే ధ్యేయంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోందన్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 2018 కల్లా పూర్తిచేసేందుకు శరవేగంతో పనులు జరుగుతున్నాయని చినరాజప్ప అన్నారు.

విద్య...ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో జిల్లాలోని పలు పాఠశాలల్లో డిజిటల్, అన్‌లైన్ తరగుతులు ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా పెట్రోలియం విశ్వవిద్యాలయం, లా యూనివర్సిటీ, తదితర జాతీయ విద్యాసంస్థలను నెలకొల్పడం జరిగిందన్నారు.

వైద్యం, ఆరోగ్యం....నిరుపేదలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, మీజిల్స్ రుబెల్లా వాక్సినేషన్ నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు.

సంక్షేమ పథకాలు....
షెడ్యూల్డ్ కులములు, తెగలు, వెనుకబడిన తరగతులు, వికలాంగులు, మైనారిటీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ, కాపు వర్గాల వారికి అన్ని విధాలా చేయూతనందించి సామాజికంగా, ఆర్థికంగా వారిని అభివృద్ధి పర్చేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు.

గృహనిర్మాణం...
ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు శాశ్వత గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. జిల్లాలోని ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం క్రింద 2,232 గృహాలు పురోగతిలో వున్నాయన్నారు.

పర్యాటకం....విశాఖ అందాలతో పర్యాటకులను ఆకర్షించేందుకు అనేక నూతన ప్రాజెక్ట్ చేపట్టడం జరుగుతోందన్నారు. ఐదు కోట్ల రూపాయలతో లంబసింగి రిసార్ట్స్, రూ. 3 కోట్లతో దల్లపల్లి రిసార్ట్స్, రుషికొండ, యారాడ బీచ్‌లలో అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు వెల్లడించారు. అంతేగాక పరిశ్రమలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామి, నీరు-చెట్టు, ఇళ్ల పట్టాల పంపిణీ, స్వచ్ఛ భారత్, క్రీడలు, గిరిజనాభివృద్ధి పథకాలు, తదితర కార్యక్రమాలన్నింటినీ సమర్థంగా నిర్వహిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన..
స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శన ఆకట్టుకుంది. ముందుగా వ్యవసాయ శాఖకు చెందిన శకటంను ప్రదర్శించగా దాని వెనుక వరుసగా గృహనిర్మాణ సంస్థ, పశుసంవర్ధక శాఖ, వెలుగు-జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జీవీయంసీ శకటం, నీటి యాజమాన్య సంస్థ, వైద్య, ఆరోగ్య శాఖకు చెందిన శకటాలను ప్రదర్శించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. 90 మందితో మధురవాడ విజయం హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన, జ్ఞానాపురం సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, స్వచ్ఛభారత్ గురించి పెన్ హైస్కూల్ చేసిన నృత్యరూపకం, జయహో..జయహో గీతానికి మధురవాడ జీవీయంసీ హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యం, పద్మనాభం స్ప్రింగ్ ఫీల్డ్ హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, డీఆర్‌డీఏ, సోషల్ వెల్ఫేర్, తదితర విభాగాలకు చెందిన 4355 మంది లబ్ధిదారులకు సుమారు 13.5 కోట్ల రూపాయల విలువ చేసే ఉపకరణాలను అందేశారు.

ఏయూలో....
ఏయూక్యాంపస్,న్యూస్‌లీడర్; దేశ , సమాజాభివృద్ధిలో యువతను భాగస్వాములుగా నిలిపేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం కృషి చేస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. 71వ సాంతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వర్సిటీ వర్గాలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వర్సిటీ ఎన్‌సీసీ, ఎంపీఈడీ, ఎన్‌ఎస్‌ఎస్, సెక్యూరిటీ విభాగాలను నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. గౌరవ అతిథి ఎయిర్ మార్షల్ ఎస్‌ఎస్ శర్మ మాట్లాడుతూ భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచంలోని అగ్ర దేశాలకు దీటుగా భారత త్రివిధ దళాలకు ఆధునీకరించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, ఆచార్య విజయమోహన్, ఆచార్య సుధాకర్, ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్య ఎన్ఏడీ పాల్, ఈసీ సభ్యులు, ప్రిన్సిపల్, డీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి వివేకనంద స్వచ్ఛంద సేవా సంస్థలో

వన్‌టౌన్ శ్రీ స్వామి వివేకనంద స్వచ్ఛంద సేవా సంస్థలో స్వాతంత్ర దినోత్సవ వేడకలు అంబరాన్నంటాయి. వివేకానంద అనాథ, వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సీనియర్ సిటిజన్ భారతమ్మతో భారత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 500 అడుగుల భారీ జాతీయ జెండాతో సమైఖ్యా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. నాటి త్యాగధనుల పోరాట ఫలమే నేటి మన స్వాతంత్రం అని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్.అగర్వాల్, సూరాడ అప్పారావు, గజపతి స్వామి, కరీం, దూదరాజు, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

37వ వార్డు గంకల అప్పారావు ఆధ్వర్యంలో...

జీవిఎంసీ 37వ వార్డులో టిడిపి వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం వివిధ గ్రామాల్లో తివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ గీతాన్ని అలపించి గౌరవ వందనం సమర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు యువత అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం వుందన్నారు. వారి అడుగుజాడల్లో నడిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ఉపాధ్యక్షుడు గొల్లమాల అప్పారావు, రొంగలి మహేశ్వరరావు, యువత కార్యదర్శి ఈతలపాక చంటి, ఈగల సురేష్, మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొల్లమాల మీనా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త రాజారావు, వార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడగల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేఎంఎల్ దేవస్థానంలో స్వాతంత్ర వేడుకలు

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడకలు ఘనంగా జరిగాయి. దేవస్థానం కార్యలయంలో మంగళవారం కార్యనిర్వహణ అధికారిణి పి.మాధవి జాతీయపతాకాన్ని ఎగురవేశారు.అనంతరం జేండా వందనం, జాతీయ గీతాన్ని అలపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ దబ్బూ భాస్కర్‌రావు, ధర్మకర్తలు పి.వి గిరిధర్, సిహెచ్. చంద్రరావు, అలయ సహాయ కార్యనిర్వహణ అధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్. సూరకుమారి, ఉపకార్యనిర్వహణ ఇంజనీరు సి.హెచ్.వి. రమణ, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఎ.ఎన్. రాజు, పి. శ్రీనువాస్, వేదపండితులు, సిబ్బంది, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చాకెట్లు, ప్రసాదములు పంపిణీ చేశారు.


పతాక ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ జహీర్

రైల్వే వాల్తేర్ డివిజన్‌లో...

రైల్వే న్యూకాలనీ స్టేడియంలో మంగళవారం రైల్వే వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎడీఆర్ఎం అజయ్ అరోరాకు ఆర్‌పిఎఫ్ దళాలు ఘనస్వాగతం పలికారు. ఆయన తొలిత త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ మేరుకు అయన ప్రసంగిస్తూ రైల్వేవిభాగం చేపట్టిన అభివృద్ధిపూర్వక కార్యక్రమాలు గురించి వెల్లడించారు. అలాగే ఎదుర్కోన్న సమస్యలు, సవాలు వంటి విషయాలు తెలియజేశారు.పెండింగ్ ప్రాజెక్ట్ సంబంధించి వచ్చిన గ్రీన్‌సిగ్నల్, తదితర విషయాలపై మాట్లాడారు. ఆర్థికంగా వాల్తేర్ డివిజన్ మరింత అబివృద్ధి చేసేందుకు మనమందరం కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం సునీల్ కుమార్, సీనియర్ డిఎస్సీ ఇబ్రహిం షరిఫ్, రైల్వే అధికారులు, ఇంజనీర్ విభాగం నుండి ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో
అరిలోవలో శ్రీకృష్ణాపురం వద్ద నున్న కేంద్రకారాగారంలో 71వ స్వాంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జైలు సూపరింటెండెంట్ ఇన్‌ఛార్జి డీఐజీ డాక్టర్ శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలను ఉద్ధేశించి మాట్లాడుతు శిక్షలో వున్న ఖైదీల మానసిన పరివర్తనతో మంచి మార్గంలో జీవించిలని కోరారు. విమ్స్ అస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సివిరావు పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, విశాఖవ్యాలీ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

స్వాతంత్ర దినోత్సవం పురష్కరించుకుని యంగ్ మెన్స్ ఫెండ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం శ్రీనగర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ నాయకులు కోలాగురువులు, అతిథులుగా జాన్‌వెస్లీ, మహామద్ షరీఫ్ హాజరై శిభిరాన్ని ప్రారభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు , 15వ వార్డు అధ్యక్షుడు లంకా శ్రీనువాసు, ఎం. రాజు, ఆర్‌విఎస్. ప్రసాద్, రామకృష్ణ, ఎం. శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం ఆధ్వర్యంలో.....

71వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని సాఫ్ట్‌వేర్ ట్రయినింగ్, ప్లేస్‌మెంట్‌లలో అగ్రగామి సంస్థ అయిన మిలీనియం సాఫ్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ మంగళవారం ప్రధాన కార్యలయం ప్రాంగణంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. సంస్థ అధినేత జి. శ్రీధర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మెగా రక్తదాన శిభిరాలని ప్రతి ఎటా రెండు సార్లు ఆగష్టు 15, జనవరి 26వ తేదిల్లో నిర్వహించి తద్వారా ఎంతోమందికి రక్తం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు డాక్టర్ డి.రామ్ రవి శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం నాడు ఇటువంటి ఉన్నతమైన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. శిభిరంలో 170 మంది రక్తదానం చేశారన్నారు.కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సిబ్బంది, బ్లడ్‌బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.


ఏయూలో గౌరవవందనం చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్


37వార్డులో జెండా ఎగురవేస్తున్న గంకల



జెండా వందనం చేస్తున్న బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ రవికుమార్



రక్తదానం నిర్వహిస్తున్న మిలీనియం సంస్థ

కాంగ్రెస్ కార్యాలయంలో... భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశం అని ద్రోణం రాజు శ్రీనివాసరావు అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం నగర కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, బమ్మిడి గంగాధర్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర సత్తిబాబు, మైనార్టీ సెల్ చైర్మన్ హైదర్ అలీ షింకా, నాయకులు గొంపా గోవింద్, తోట వాసుదేవరావు, కర్రి రామారెడ్డి, జగ్గపల్లి అప్పలరాజు, గుత్తుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావ్, అబీదా, డీవీఎస్ ప్రసాదరెడ్డి, చుక్క పైడిరాజురెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మహాత్ముడి చిత్రపటానికి ద్రోణంరాజు శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పార్చన



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర జిల్లాల కొంగుబంగారమైన బురుజుపేట శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారుకు మంగళవారం "అష్టదళ పద్మారాధన" (స్వర్ణపుష్పార్చన) ఘనంగా జరిగింది. ఈ పూజలో 20 మంది ఉభయ దాతలు పాల్గొన్నారు. ఉద`యం గంటల 8 నుండి 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ప్రత్యేక పూజకు రూ.1,116లకు చెల్లించిన యెడల దంపతులను అనుమతించ బడునని ఆలయవర్గాలు వెల్లడించా యి. పూజకు కావాలసిన సామాగ్రిని దేవస్థానం అందజేస్తారన్నారు. ఇతర వివరాలకు 0891-2711725, 2566514 నందు సంప్రదించాలన్నారు. అలాగే ఈనెల 18వ తేదిన దేవదాయ ధర్మాదాయ శాఖ, శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక శ్రావణలక్ష్మీ పూజలు ఉచితంగా నిర్వహిం చన్నుట్లు ఆలయ ఈఓ. ఎస్.మాధవి పేర్కోన్నారు. ఈ పూజలు ఉదయం గంటల 7 నుండి 8 వరుకు జరుగుతాయన్నారు. పాల్గొనదలిచిన వారు దేవస్థానం మెయిన్ కౌంటర్ నందు అప్లికేషన్ స్వీకరించి తమపేర్లను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఇస్కాన్, విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవినిల అధ్వర్యంలో సాగర్‌నగర్‌లో గల ఇస్కాన్ హరేకృష్ణ ల్యాండ్‌లో వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చి రాధాసమేతుడైన శ్రీ కృష్ణ భగవానుడిని దర్శించుకొని ఆధ్యాత్మిక అనుభూతికి లోనయ్యారు. , అఖండ హరినామ సంకీర్తన, ఉయ్యాల సేవ, రంగోలి పోటీ, పుష్పాలంకరణ పోటీ ఉట్టి కొట్టే కార్యక్రమం, విచిత్ర వేష ధారణ, సోలో డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్ పోటీలు నిర్వహిం చడం జరిగింది. అనంతరం సాంబదాస్ ప్రభుజీ శ్రీ కృష్ణ జన్మాష్టమిపై దివ్య సందేశాన్ని ఇచ్చారు. లడ్డూ గోపాలునికి పుష్పాభిషేకం, తదుపరి వివిధ ద్రవ్యాలతో బాలకృష్ణుని ఉత్సవ మూర్తికి అభిషేకం, నగరానికి చెందిన 37 పాఠశాలలనుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఉట్టి కొట్టే సందర్భంగా పాల్గొని వారి ఉత్సాహాన్ని కనబరిచారు. శ్రీ కృష్ణ అష్టమి రోజున నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అంధ్ర విశ్వ కళా పరిషత్ ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, ఇస్కాన్ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్‌ల చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్, మాతాజీ నితాయి సేవినీ, సంస్థ పీఆర్‌ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, నగరానికి చెందిన ప్రముఖులు వేలాది సంఖ్యలో భక్తులు, ఇస్కాన్ జీవిత కాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భక్తజన సందోహంతో పోటెత్తిన సాగర్ నగర్ ఇస్కాన్

హరేకృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో .....

హరేకృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీలో గల ఆళ్వార్ దాస్ గ్రౌండ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడులకను వైభవంగా నిర్వహించారు. సంస్థ ప్రతినిధి యధురాజ దాస్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా హరినామ జపయజ్ఞం నిర్వహించారు. భక్తులు 108 సార్లు హరే కృష్ణ మహామంత్రాన్ని 108 పలకల మీద జపించి, ఈ ఉత్సవంలో భాగంగా బాల గోపాలునికి ఉయ్యాల సేవ నిర్వహించారు. అదేవిధంగా ఉదయం 6.30 గంటలకు, అదేరోజు రాత్రి 10 గంటలకు అభిషేకాన్ని నేత్ర పర్వంగా చేశారు. ఉదయం 8.30 నుంచి భక్తులకు దర్శనాలు కల్పించారు. అదేవిధంగా ప్రఖ్యాత కళాకారులు వెంకటకృష్ణ గణేష్ త్యాగరాజ్, కె.సరస్వతి, చైతన్య బ్రదర్స్, మండపాక శారదలచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అంతేగాక ప్రత్యేక హారతి, పూజలు, భగవద్గీత గ్రంథ వితరణ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులందరికీ ఉచిత ప్రసాదాన్ని అందజేశామని చెప్పారు.




లీడర్ సంపాదకీయం

గోరఖ్‌పూర్ ఘోరం

స్వతంత్ర భారతానికి నేటితో డెబ్బైయేండ్లు నిండాయి. డెబ్బై ఒకటవ స్వాతంత్ర్యదినోత్సవ సంబురాల్లో యావత్ దేశం మునిగిపోయింది. నవ దేశం దగ్గరలోనే ఉందని ఏలికలు సుద్దుల సందేశాలు ఇస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో బాబా రాఘవ్ దాస్ ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రిలో ప్రాణవాయువు అందక 72మంది చిన్నారుల ప్రాణాలు విడిచిన విషాదం స్వతంత్ర భారతం ఎంత దయనీయ స్థితిలో ఉందో అద్దం పడుతోంది. కూడు, గుడ్డ, విద్య, వైద్యం ప్రజల ప్రాథమిక హక్కుగా ఉండాలంటూ రాజ్యాంగ స ృష్టి కర్తలు శ్రేయోరాజ్యాన్ని ప్రతిపాదించగా ఇన్నేండ్లయినా అది సాకారం కాలేదని గోరఖ్‌పూర్ మ ృత్యు ఘోష మరోసారి స్పష్టం చేస్తోంది. పసికందుల మరణాలు హ ృదయం ఉన్న ప్రతి ఒక్కరినీ కలచివేస్తుండగా, కేంద్రంలో, యూపీలో జమిలిగా అధికారం వెలగబెడుతున్న బీజేపీ ప్రభుత్వాలు ఘటనపై ఒకరికి మించి మరొకరు చేస్తున్న విన్యాసాలు సిగ్గుమాలినవీ క్షమించరానివీ. ప్రభుత్వాల తప్పేమీ లేదని సమర్థించుకునేందుకు పడుతున్న పాట్లు అత్యంత దుర్మార్గమైనవి. కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించని కారణంగా ఆక్సిజన్ సరఫరా నిలిపివేయడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలు, శిశువులు ఊపిరాడక పిట్టల్లా రాలిపోయారని లోకం కోడై కూస్తుండగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాత్రం ఆక్సిజన్ కొరత లేదని కొట్టి పారేసి నేరం నుంచి తప్పించుకునేందుకు వెంపర్లాడారు. యూపీలో ఎప్పటి నుంచో మెదడువాపు వ్యాధి ఉందంటూ గత సమాజ్‌వాదీ సర్కారును ముగ్గులోకి లాగి రాజకీయం చేయడం హేయమైన చర్య. సీఎం యోగిని మించిపోయారు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సిద్దార్థసింగ్. రోజుకు పది మంది చొప్పున ఆస్పత్రిలో చనిపోవడం సాధారణమంటూ సర్కారు కాఠిన్యాన్ని జంకు గొంకు లేకుండా బయట పెట్టారు. ఆస్పత్రిని సందర్శించిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా అయితే భౌగోళికంగా యూపీని వైరస్‌లు సోకుతాయంటూ పిల్లల వ్యాధులపై పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తామని కంటితుడుపు ప్రకటన చేశారు. శుక్రవారం పిల్లల మరణాలపై మీడియా గగ్గోలు పెట్టగా తదుపరి రెండు మూడు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బీజేపీ పెద్దల్లో ఎలాంటి పశ్చాత్తాపం లేకపోగా స్వీయ సమర్థనలకు పెద్ద పీట వేయడం దారుణాతిదారుణం. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం గోరఖ్‌పూర్. పిల్లల మరణాలు వెలుగులోకొచ్చిన నాటికి రెండు రోజుల ముందు యోగి సదరు ఆస్పత్రిని, పిల్లల వార్డును తనిఖీ చేశారు. ఆయన సందర్శించే నాటికే ఆక్సిజన్ సరఫరా నిలిచిపోయి కొన్ని మరణాలు సంభవించాయి. సీఎం దృష్టికి ఈ విషయం ఎందుకు రాలేదు? ఒకవేళ వచ్చినా పట్టించుకోలేదా? విచారణ దీనిపై జరగాలి. సకాలంలో ఆక్సిజన్ బకాయిలు చెల్లించనందుకు ప్రిన్సిపాల్‌ను, విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై పిల్లలవార్డు డాక్టర్‌ను సస్పెండ్ చేసింది సర్కారు. రూ.70 లక్షల బకాయిలంటే కొన్ని నెలలుగా చెల్లించట్లేదనేగా? నిధులు ఇవ్వాల్సింది యూపీ సర్కారే అయినప్పుడు మొదటి ముద్దాయి ఆ ప్రభుత్వ అధినేత యోగీనే అవుతారు. అసలు విషయాన్ని వదిలేసి రెండు రోజులు ఆలస్యంగా బిల్లులు చెల్లించారంటూ ప్రిన్సిపాల్‌పై నేరం మోపడం మసిపూసి మారేడుకాయ చేసేందుకేగా? పైగా స్వంత డబ్బుతో ఆక్సిజన్ కొనుగోలు చేసి పిల్లలను రక్షించే ప్రయత్నం చేసిన వార్డు డాక్టర్‌ను కూడా ఇందుకు బలిచేయటం మరీ దుర్మార్గం. కేంద్ర హోంశాఖ ప్రకటన మరీ విడ్డూరం. 21మందే చనిపోయారని మరణాల సంఖ్య తగ్గించింది. ఆక్సిజన్ కొరత వల్లనేనని ముక్తాయించింది. నోరులేని ఆవుల రక్షణకు ప్రత్యేక దళాలను నెలకొల్పి నడిపిస్తున్న యోగికి ఆవులకంటే పసికందుల ప్రాణాలు త ృణప్రాయం అయ్యాయి. ముమ్మాటికీ గోరఖ్‌పూర్ దారుణానికి ప్రధాన కారణం ఆ రాష్ట్ర ప్రభుత్వమే. దర్యాప్తు చేయాల్సింది సర్కారుపైనే. యోగి ప్రభుత్వం అధికారంలో ఉంటే నిష్పక్షపాత విచారణ దుర్లభం. నిష్పాక్షికతపై నిత్యం ప్రవచించే ప్రధాని మోడీ, యోగితో రాజీనామా చేయించి సమగ్ర విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయి. ప్రజలు విశ్వసిస్తారు.

స్వాతంత్ర్య పోరాటంలో లచ్చన్న



స్వాతంత్ర సమరయోధులు క్రీ.శే గౌతు లచ్చన్న ఆగస్టు 16 జయంతి సందర్భంగా.. ప్రత్యేక వ్యాసం

అది 1930 మే 22వ తేదీ లచ్చన్న జీవన మార్గంలో మార్పు తెచ్చిన అతి ముఖ్యమైన దినం. జీవితం మలుపు తిరిగిన దినం. అప్పటికి తన వయస్సు 21 సంవత్సరాలు.

ఆనాడు రాజకీయ జీవితంలో అడుగు పెట్టడమన్న అగ్నిలో దూకినట్లేఈనాడువలె కాదు. అధికారాలు, పదవులు, భోగభాగ్యాలు, సన్మానాలు , హోదా, అంతస్తులు లేవు. పైగా ఆనాడు లాటీ దెబ్బలు, జీవిత ఖైదు చెసాలలో చిత్రహింసలకు గురికావడం, ఫలితమాశించని పోరాటమార్గం స్వార్ధానికి చోటులేని భగీరథ ప్రయత్నం. దేశమాత దాస్య శృంఖలాల్ని ఛేదించడం బానిసత్వం నుండి విడివిడి ప్రజాస్వామ్య రాజ్యాధికారాన్ని జాతి పొంద నభిలషించే బృహత్తర మహత్తర దివ్యాశయం సామాజిక శ్రేయస్సు, దేశ శ్రేయస్సు తప్పించి స్వీయ వ్యక్తిగత లాభాపేక్ష కీర్తి ప్రతిష్టల కిసుమంతయిన విలువివ్వని స్వాతంత్ర్య పోరాటంలో సైనికునిగా ముందుకు సాగిపోవడమే. లచ్చన్నది దృఢ శరీరం, బలిష్టమైన ఆకారం ఆరోగ్యవంతమైన శారీరక పటిష్టతకు ప్రతిరూపం యవ్వనంతో పొంగి పొరలుతున్న కండరాలు మేరునగ శిఖరాల్ని కూడా అధిష్టిం చగలనన్న ఆత్మవిశ్వాసం జలనిధులను కూడ దాటా గలనన్న నమ్మకం, విశ్వాసం. తను శారీరక పరిశ్రమ జేసిన అందులోను అజే యుడు ననిపించుకొనగలడు. బుద్ధిపరంగా జీవించ దలచిన ఆనాటి కాలంలో తన చదువు నేటి ఉన్నత చదువులకన్నా మిన్న.

లచ్చన్న తన శరీర సౌష్టవాన్ని పరిశీలించుకున్నారు. బలిసిన కండల్ని దేశమాత గుండెల్లో గునపాల్ని గుచ్చుతున్న బ్రిటీషువారిని తుదముట్టించటానికి ఉప యోగించదలచారు. తన గుండె ధైర్యాన్ని విప్లవాగ్నిని మండించుటలో సమిధగా వాడాలని భావించారు. జెండా చేతపట్టుకొని ముందుకు పదండి అని చాటుతూ కదం త్రొక్కుతూ పదం పాడుగూ పదిమందిని ఉద్యమం వైపు నడిపించే రసవత్తర నాట కంలో నాందీ ప్రస్తావన జేశారు.

1930 ఏప్రియల్ 6వ తేదీన పూజ్యబాపూజీ తన పూజావిధిని నిర్వర్తించిన తరువాత సత్యాగ్రహాన్ని 6-30 గంటలకు సబర్మతీ ఆశ్రమంలో దండియాత్ర ప్రారంభించారు. తే 13-4-1930 వర సత్యాగ్రహం కొనసాగాలని దేశప్రజలకు పిలుపునిచ్చారు. దేశం యావత్తు ప్రజా నీకం కదిలింది. సత్యాగ్రహ సమరం సాగింది.

గంజాం జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ:

ఆనాడు గంజాం జిల్లా ఆంధ్రాలోనే ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఒక జిల్లాగా ఉండేది ఉత్తరాంధ్రలో ఒరిస్సా రాష్ట్రం సరిహద్దులో ఉన్న గంజాం జిల్లాలోనే లచ్చన్న గారి స్వగ్రామం బారువా ఉండేది. ప్రస్తుతం గంజాం జిల్లా ఒరిస్సా రాష్ట్రంలో ఉంది. రాష్ట్రాల పునర్వి భజనంలో ఒరిస్సాకు గంజాం చెందిపోయినా ఇచ్ఛా పురం, సోంపేట, బారువా, మందసా ప్రాంతాలు ఆంధ్రకు మిగిలాయి.

బారువాలో సత్యాగ్రహ శిబిరం:

ఆనాటి గంజాం జిల్లా ఆంధ్రా కాంగ్రెస్ కమిటీ నాయ కుడిగా ఉన్న రామలింగం మాష్టరు కల్గికోట కళాశాల ప్రిన్స్‌పాల్, నిష్టల సోమయాజులు, న్యాపతి నారాయణమూర్తి, పుల్లెల శ్యామసుందరరావు, ఆదుర్తి లక్ష్మీ నాయుడమ్మ, నారాయణరావు మొదలగు ప్రముఖులుండేవారు. గాంధీజీ పిలుపునందుకొని కాంగ్రెస& కమిటీ బారువాలో ఉప్పుసత్యాగ్రహ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అంతటా తిరిగి ఉపన్యాస వేదికల నేర్పరచి రాజకీయ చైతన్యం కలిగిస్తూ, బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. లచ్చన్న రాజకీయ ప్రవేశానికి రంగస్థలాలు బారువా, సోంపేటలే.

బారువాకు అతి చేరువలో ఉన్న సముద్ర ప్రాంతంలో గల ఉప్పుమడుల నుండి ఉప్పును పండించి, సేకరించి బహిరంగ సమావేశాల్లో ఉద్రేకంగా ఉపన్యాసాలిస్తూ ఆ ఉప్పు పొట్లాలను వేలం వేశారు. తద్వారా వచ్చిన మొత్తాన్ని ఉద్యమానికి వినియోగించేవారు. ఆనాటి నాయకుల ఆదేశాలను అనుసరించడం లచ్చన్న నిత్య దినచర్య.

భారతీయుల, విదేశీయుల జీతాల్లో తేడాలు పోవాలని, పన్నులు ఎత్తి వేయాలని, ముఖ్యంగా బీదలకు అవసరమైన ఉప్పు పన్ను తొలగించాలని దండి సత్యాగ్రహం చేస్తున్న గాంధీజీ ఉప్పు తయారు చేయటానికి సిద్ధప డుతుండగా అప్పటి వైస్రాయి లార్డ్ ఇర్విన్ అరెస్టు చేయించాడు. ఈ వార్త దావానలంలా దేశం నలుమూలలా వ్యాపించింది. అది తెలియగానే ఉద్యమ కేంద్రంగా నిలిచిన బారువాలో హర్తాళ్ జరిగింది. విదేశీ వస్త్రాలను సేకరించి దహన కార్యక్రమం సాగించాడు. ఆ సన్నివేశానికి ఉత్తేజితుడై లచ్చన్న తను ధరించిన వస్త్రాలను అందరూ చూస్తుండగానే అగ్నిగుండంలో వేసి తను కూడా దేశాభిమాని అని తెలియ పరచుకొన్నాడు. ఉడతాభక్తిగా తనదేశ భక్తిని ప్రదర్శించిన వ్యక్తిగా నిలద్రొక్కుకున్నారు.

అందరి ఆవేశపుకేకలతో తనూవంతపాడు తూ ఉప్పును పండించినంత మాత్రాన దేశానికి స్వరాజ్యం ఎలావస్తుందా అని ఆలోచించేవాడు కొందరయితే అవహేళన చేస్తూ ఎదురుతిరిగితే, ఇది గాంధీజీ పిలుపు దేశానికి మలుపు. మీకేంతెలుసురా అందులోని ప్రత్యేకత. అని సమర్ధించేవారు లచ్చన్న.

“లచ్చన్నా, ఏమటిరా నీ ఉబలాటం? వీధుల వెంట తిరిగితే స్వరాజ్యం వస్తుందా? ఎక్కడో గాంధీజీ ఉపవాసమట. ఇక్కట వీళ్ళ ఆందోళనలట! వీళ్ళా స్వరాజ్యం తెచ్చేది? బ్రిటీషువారిని దుడ్డుకర్రలతో కొట్టి పంపిచేస్తారా? వీళ్ళు వాళ్ళేమిటి? వాళ్ళ సైన్యమేమిటి. వాళ్ళు పరిపాలనలో దిట్టలు అప్పటి ఆనాటి జమిందార్ల ఏజంట్లుగా ఉన్న పెత్తందార్ల ప్రచారం.

లచ్చన్న ఎదరు దెబ్బ కొట్టినట్లుగా కుదురుగా వారికి సమాధానం ఇచ్చేవారు. కోతులతో రాముడు లంక చేరాడన్నా, రావణాసురుని చంపాడన్నా మీరు నమ్ముతారు. దేశ భక్తితో స్వరాజ్యం తెస్తాడన్న గాంధీ జీని మాత్రం నమ్మరు. అది మీ ఖర్మ. అమాయకత, అజ్ఞానం అన్నది లచ్చన్న ప్రచారం.

సత్యాగ్రహం ఉధృతంగా కొనసాగతున్నపుడు గంజాం జిల్లా కలెక్టరు తెల్లదొర ఆస్టిన్ ఏమాత్రం చలిం చలేదు. ఏ ఒక్కరిని అరెస్టు చేయలేదు. ఎకనక్కాలా డినా, ఎదరు జవాబులు చెప్పినా పోలీసులు కిమ్మన కుండేవారు. సత్యాగ్రహం చేసినవారిలో అరెస్టు చేస్తే జైళ్ళకు వెళ్లాలని ఉవ్విళ్ళూరేవారు. ఉడుకురక్తంతో దేశభక్తితో ఉప్పొంగిపోయేవారు. బారువా సత్యాగ్రహ శిబిరంలో ఏ అరెస్టులుగాని ప్రతిఘటనగాని లేవు. తోక ముడిచిందిరా ప్రభుత్వం అన్న అపహాస్యాలు కూడా వెలిగాయి.

నౌపడలో ఉద్యమం –ప్రమాణపత్రంపై సంతకం

కాంగ్రెస్ రథసారథి గాంధీజీ ఉప్పుకొర్లపై దండ యాత్రకు పిలుపు నిచ్చారు. గాంధీజీ దండి ఉప్పు కొరార్లపై దండయాత్ర ప్రకటించిన మరుక్షణం ఆనాటి గంజాం జిల్లా ఆంధ్రకాంగ్రెస్ కమిటీ జిల్లా పరిధిలో ఒక కార్యక్రమాన్ని తీసుకొన్నది.


నౌపడా ఉప్పుకొఠార్‌లపై దండయాత్రకు సన్నాహాలు ప్రారంభించింది. బారువానుండి సత్యాగ్రహ శిబిరాన్ని నౌపడాకు మార్చారు. ఏప్రియల్ 22న ఉప్పుకొఠార్లపై కాంగ్రెస్ నాయకత్వంలో దండియాత్ర జరుగుతుందని కరపత్రాల ద్వారా వాల్‌పోష్టర్ల ద్వారా జిల్లా నలుమూలలా వ్యాపించ చేశారు.

సత్యాగ్రహ శిబిరం దేశ భక్తులను పాల్గొనవలసినదిగా అర్ధించింది. యువకులను ప్రోత్సహించింది. అందరూపచ్చి శిబిరంలో చేరుతున్నారు.

చెరసాలలో లచ్చన్న (ఉప్పుసత్యాగ్రహం)

గాంధీజీ పిలుపు నందుకుని గంజాంజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీవారు బారువాలో ఏర్పరచిన ఉప్పుసత్యాగ్రహోద్యమం సాగింది. సత్యాగ్రహం దళంలో లచ్చన్న యువ బృందానికి నాయకుడు. నిత్య ఆవేశం. సదా ఉద్రేకం కల లచ్చన్నను ఆనాటి దళంలోవేరొకరు అధిగమించలేకపోయారు. అందరూ ఈ తనిని గుర్తించేవారు. ముఖ్యంగా పెద్ద అయిన కాంగ్రెస్ వాది కాళ్ళ కూరి కృష్ణమూర్తిగారు. జైల్లో లచ్చన్నను చేరదీసి అందరికన్న మిన్నగా జూచేవారు. టెక్కలిలో సత్యాగ్రహులను అరెస్టు చేసినారనగానే పల్లెప్రాంతం అంతా తిరగబడింది వారిని చూడడానికి. జైల్లో వేయడమంటే ఇక మరి జన్మలేనిట్లే. వారిముఖాలు ఇకకన్పించేది లేదు. వారు ఎక్కడ ఉంటారో, ఎలా ఉంటారో ఎవరికీ తెలియదు. తెల్లదొరల కళ్లబడినవారి బ్రతుకులు తెల్లారిపోయినట్లే అన్న నమ్మకాలతో అమాయక గ్రామీణప్రాంత ప్రజలుండేవారు.జైలు జీవితం ఈనాటి వలె కాదు. ఆనాడు పౌరహక్కులు నామ మాంత్రంగా ఉన్న కాలమది. ఖైదీలు అన్నపదం అప్పట్లో సమాజంలో భయం కరమైన శబ్దం. భీతావహం పుట్టించే శబ్దం. ఇరుకుగదుల్లో ఊపిరి అడవి స్థితిలో కటకటాల మధ్య బంధిస్తారు. అది ఎంత నికృష్టమైనదో, దుర్భరమైనదో, బాధాకరమైనదో, ఊహకందని విషయం. మానవుడు స్వేచ్ఛాజీవి. ధన, మాన, ప్రాణాలను అర్పిస్తాడేకాని బంధించబడియుండడా నికి సుతరాము అంగీకరించడు. ప్రాచీన గ్రీకులను శత్రువులు స్వేచ్ఛకావాలా? దన సంపదలు కావాలా అని ప్రశ్నిస్తే స్వేచ్ఛనే ఎన్నుకొన్నారట.

ఆర్ట్ ఆఫ్ లివింగ్



విధివశాత్తుగానో, మీరు చేయవలసి యున్నది ఏదైనా జరుగడంలోనే ఒక కోరిక పొడచూపవచ్చును. అయితే మీరు ఆ విధంగా ఎందుకు ప్రవర్తించారో దానికి గల కారణ ముగాని ఎరుకగాని మీకు తెలిసి యుండదు. ఉదా: కెనడా, క్యూబెక్‌ఓని ఒక సహృదయుడు 30 సంవత్సరాలు ఒక ఫార్మ్‌పైన పనిచేసి రోడ్లు నిర్మిం చాడు. అయితే ఆ ఫార్మ్ మన మాంత్రి యల్ ఆశ్రమం కావాలసి యున్నదని అతనికి తెలియదు. అతను నిర్మించిన రోడ్లను ఇప్పుడు మేము ఉపయోగిస్తున్నాము.

ధర్మశాల, హిమాచల్ ప్రదేశ్, భారత దేశం

కోరికలు మిమ్మలను అడగకుండనే వాటంతట అవే ఉత్పన్నమవుతాయి. కోరికలు కల్గినప్పుడు మీరు వాటిని ఏం చేస్తారు? మాకు ఏ కోరికలు వద్దు అని మీరు అన్నట్లయితే ఆ కోరికయే మరో కోరిక అవుతుంది. ఇక్కడ మీకొక కిటుకు ఉంది. మీరు సినిమాకు వెళ్లదలిచనట్ల యితే మీరొక టికెట్టు కొనుక్కోవాలి. దానిని ద్వారం వద్ద ఇవ్వాలి. మీరే ఆ టికెట్‌ను పట్టుకొని ఉన్నచో లోపలికి ఎలా పోగలరు? అదే విధంగా ఒక కాలేజీలో మీరు చేరాలనుకుంటే ఒక దరఖాస్తు ఫారాన్ని నింపి దానిని సమర్పించారు. దానినే పట్టుకొని యుండకూడదు. అదే విధంగా జీవన యాత్రలో కూడ, మీ కోరికలను సమర్పించుకుంటూ ఉండాలి, కానీ వాటిని పట్టుకొని వ్రేలాడ కూడదు. ఆ కోరికలను సమర్పిస్తూపోతే కొన్ని కోరికలే ఉత్పన్నమవుతుంటాయి.

తమ కోరికలు పూర్తికాకమునుపే ఇంకా కోరికలనుకోరేవారు దుర దృష్టవంతులు. చాలా కాలం తరువాత తమ కోరికలు నెరవేరే వాళ్లు కొద్దిగా అదృష్టవంతులు. కోరిక కలుగగానే అది పూర్తి అయిన వారు ఎక్కువ అదృష్ట వంతులు.

కోరికలను అధిగమిస్తేనే..

కోరిక తల్తెత్తకపూ ర్వమే అది పూర్తి అయన వారు మిక్కిలి అదృష్టవంతులు.

స్వర్గశ్రమం, ఋషీకేశ్, భారతదేశం.

బుద్ధుడు కోరికలే దుఃఖానికంతకు కారణభూతమని అన్నాడు. మీ కోరిక నెరవేరనట్లయితే అది నిరాశకు దారితీస్తుంది. దుఃఖం కలిగిస్తుంది. మీ కోరిక పూర్తి అయినట్లయితే మీరు మళ్లీ ఖాళీగా ఉంటారు. కోరిక సుఖకారకమని వసిష్ఠుడు చెప్పినాడు ఒక వస్తువునుంచి లేదా ఒక వ్యక్తి నుండి మీరు దానిని కోరినప్పుడు మాత్రమే ఆ సుఖం మీకు దొరకవచ్చును. మీరు ఆ వస్తువును కోరనప్పుడు, దానిని నుంచి మీకు సంతోషం కలగదు.

దిన ఫలాలు

మంగళవారం - 16-8-2017

మేషం : దూరపు బంధువుల ప్రోత్సాహంతో పనులలో పురోభివృద్ధిని సాధిస్తారు. రాజకీయ నాయకులు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేసి ఇబ్బందులను ఎదుర్కొంటారు.

వృషభం: మీరు ఉద్దేశ్యపూర్వకంగా ఎవరినీ దూషిం చకపోయినా ఎదుటివారి అపోహలకు లోనయ్యే అవకాశం ఉంది. సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు.

మిథునం : మీ గౌరవానికి భంగం కలిగించే సంఘటనలెదురవుతాయి. నిరుద్యోగులకు మంచి మంచి అవకాశాలు లభిస్తాయి. మత్స్య, కోళ్ల, గొర్రెల వ్యాపారస్తులకు కలిసిరాగలదు.

కర్కాటకం : మీ వ్యవహారజ్ఞానం, సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. స్త్రీలు తొందరపాటు నిర్ణయాల వల్ల ఇబ్బందులకు లోనవుతారు. విదేశీ వస్తువుల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

సింహం : ఒకేసారి అనేక పనులు మీదపడటంతో ఒకింత అసహనానికి గురవుతారు. ఆరోగ్యం విషయంలోనూ, చాలా మెళకువ అవసరం. కాళ్లు, నడుము, నరాలకు సంబంధించి చికాకులు.

కన్య : దైవకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. ఆత్మీయులను విమర్శించడం మంచిదికాదని గమనించండి. మీ ఆంతరింగిక విషయాలను బయటకు వ్యక్తం చేయకండి.

తుల : ఉమ్మడి వ్యవహారాలు, ఆస్తి పంపకాలు ఒక కొలిక్కి వచ్చే ఆస్కారం ఉంది. మిత్రుల వల్ల అపనిందలు, అపవాదులు ఎదుర్కొంటారు. నూతన పరిచయాలు, వ్యాపకాలు మీ పురోభివృద్ధి.

వృశ్చికం : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. నిగ్రహం పాటించడం క్షేమదాయకం. వాహనం, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

ధనస్సు : రుణ, విదేశీయాన యత్నాల్లో ఆటంకాలెదుర్కొంటారు. కుటుంబ వ్యవహారాలలో కానీ, శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. మతపరమైన విషయాల పట్ల ఏకాగ్రత వహిస్తారు.

మకరం : రాజకీయనేతలు తరచూ సభలు, యూనియన్ సమావేశాలు, చర్చల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. బంధువులతో సంబంధాలు బలపడతాయి.

కుంభం : మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. ప్రముఖుల కలయిక కోసం అధిక సమయం వెచ్చిస్తారు.

మీనం : విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. అతిథి మర్యాదలు బాగుగా నిర్వహిస్తారు.

అందం - ఆరోగ్యం




రక్తహీనత రాకుండా...

మహిళల్లో రక్తహీనత తరచూ కనిపించే సమస్య. అధ్యయనాల ప్రకారం.. యాభైశాతానికి పైగా మహిళల్లో ఈ సమస్య ఉంటుందట. మరి దాన్నుంచి బయటపడాలంటే... ఇనుము పోషకం శరీరానికి పుష్కలంగా అందేలా చూసుకోవాలి. దానివల్ల మరికొన్ని లాభాలూ ఉన్నాయి.

❖ శరీరానికి కావాల్సిన పోషకాల్లో ముఖ్యమైంది ఇనుము. దీని లోపం వల్లే రక్తహీనత ఏర్పడుతుంది. అలసటా, ఆయాసం, తలనొప్పీ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు.. వంటివన్నీ దీని లక్షణాలే. అవి తరచూ కనిపిస్తోంటే.. రక్తహీనత ఉందేమోనని సందేహించాలి. దానికి సంబంధించిన పరీక్ష చేయించుకోవడం మంచిది.

❖ గర్భిణీల్లో ఈ సమస్య ఉంటే గనుక ఆ ప్రభావం పుట్టబోయే పాపాయిపైనా పడుతుంది. కాబట్టి వైద్యులు సూచించే ఐరన్‌మాత్రల్ని తప్పనిసరిగా వేసుకోవాలి.

❖ ఇనుమును తగిన మోతాదులో తీసుకోవడం వల్ల హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఈ హిమోగ్లోబినే శరీరం మొత్తానికి కావాల్సిన ప్రాణవా యువుని సరఫరా చేస్తుంది. ముఖ్యంగా మెదడు చురుగ్గా పనిచేయాలంటే తగి నంత ప్రాణవాయువు అందాలి. కాబట్టి.. ఇనుము



మన మేధస్సు, మానసిక ఎదుగుదలకి కీలకం.

❖ ఇనుము మీ శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీక రిస్తుంది. కండరాల ఆరోగ్యం కూడా దీనిపైనే ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఐరన్ తక్కువైతే కండరాలు సరిగా పనిచేయక మీరే పనిచేయాలన్నా ఓపిక ఉండదు.




స్వాతంత్ర్య సమరయోధుడు
దయాధర్మ దాన శీలుడు
దేశోద్ధారక కాశీనాథుడు
పత్రికాకాశాన మార్తాండ సముడు



- బ్నిం, భావచిత్రాలు

చరిత్రలో ఆగస్టు 16



1886 : ఆధ్యాత్మిక గురువు రామకృష? పరమహంస మరణం (జ.1836).

1909 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సర్దార్ బిరుదాంకితుడు గౌతు లచ్చన్న జననం (మ.2006).

1920 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జననం (మ.2001).

1958 : అమెరికన్ నటి, పాటగత్తె, పాటల రచయిత్రి మడొన్నా (మడొన్నా లూయీ సిక్కోన్) జననం.

1981 : బాలీవుడ్ చలనచిత్ర నటుడు ఉపేన్ పటేల్ జననం.

1996 : వేద పండితుడు, గాంధేయవాది మరియు ప్రాచీన గ్రంథాల అనువాదకుడు చర్ల గణపతిశాస్త్రి మరణం (జ.1909).

2010 : ప్రసిద్ధ ప్లాస్టిక్ సర్జన్ డా. ఫ్రాంక్ ర్యాన్ , 50వ ఏట, కారు ప్రమాదంలో మరణించాడు.

1919 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 8వ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య జననం (మ.1986). టంగుటూరి అంజయ్య (ఆగష్టు 16, 1919 – అక్టోబరు 19, 1986), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 8వ ముఖ్యమంత్రి. ఈయన 1980 అక్టోబరు నుండి 1982 ఫిబ్రవరి వరకు 16 నెలలపాటు ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ఆంజయ్య 1919, ఆగష్టు 16న హైదరాబాదులో జన్మించాడు. అంజయ్య తండ్రి పాపిరెడ్డిది మెదక్ జిల్లా, భానూర్ గ్రామం. అయితే వారి కుటుంబం హైదరాబాదులో స్థిరపడింది. ఆంజయ్య సుల్తాన్ బజార్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ వరకూ చదువుకున్నాడు. హైదరాబాదు ఆల్విన్ పరిశ్రమలో ఆరణాల కూలీగా జీవితము ప్రారంభించిన అంజయ్య, కార్మిక నాయకునిగా ఎదిగి ఆ తరువాత కేంద్ర కార్మిక మంత్రి అయ్యాడు కాంగ్రెసు పార్టీకి చెందిన అంజయ్య మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గము నుండి రాష్ట్ర శాసన సభకు ఎన్నికైనాడు.

ముఖ్యమంత్రిగా 1980లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వములో అసమ్మతి ఉధ ృతమై, అవినీతి ఆరోపణలు పెరిగిపోవడముతో కాంగ్రెసు పార్టీ అధిష్టాన వర్గము ఆయన్ను తొలగించి, కేంద్రములో ఇందిరా గాంధీ మంత్రివర్గములో కార్మిక శాఖా మంత్రిగా పనిచేస్తున్న అంజయ్యను ముఖ్యమంత్రిగా నియమించింది. పార్టీలో సొంత వర్గమంటూ లేని అంజయ్య వివిధ వర్గాల వారికి మంత్రివర్గములో పదువులు ఇవ్వాల్సి వచ్చింది. 61 మంది మంత్రులతో, అంజయ్య భారీ మంత్రివర్గాన్ని హాస్యాస్పదంగా జంబో మంత్రివర్గమని పిలిచేవారు.

తిరుమల చరితామృతం

వెయ్యికాళ్ల మండపం కూల్చడా నికి, ఈ కళ్యాణోత్సవాల కోసం పెద్ద కళ్యాణ మండపం ప్రాకారంలోకి వచ్చేటట్లు చేయడానికి ఇంకో మహా ప్రాకారం నిర్మించాలన్నంత వరకూ వెళ్లి, అది పెద్ద వివాదంగా మారి, ఆ వివాద పరిష్కారానికి ఒక త్రిసభ్య కమిటీని నా అధ్యక్షతనే నియమించడం జరిగింది. ఆ విషయాలు తర్వాత చర్చించుకొందాం.

ఈ మధ్యకాలం 1970/80ల వరకూ ఈ మండపంలోనే, ఉదయం తిరుప్పావడ / సహస్రకలశాభిషేకం వంటి సేవలయినతర్వాత పరకామణి (అంటే హుండీలో వచ్చిన కానుకలు వేరుచేసి, లెక్కించే కార్యక్రమం) జరిగేది. ఆ రోజుల్లో హుండీ రోజుకు ఒకసారి లేదా రెండు సార్లు నిండుతుండేది. తర్వాత కాలంలో ఈ పరకామణిని విమాన ప్రాకారంలోని కళ్యాణ మండపానికి మార్చడం జరిగింది. ఆ తర్వాత అక్కడ స్థలం సరిపోక - విమాన ప్రాకారం, పశ్చిమ భాగాన్నంతా కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేసి, అది వరకు ఉన్న పరిమళ గంధం అరలను, దేవస్థానాల ప్రచురణలు, కాలెండర్లు, డాలర్లు అమ్మే విభాగాన్ని అక్కడి నుంచి తీసేసి ఇప్పుడు ఆ ప్రదేశాన్ని పరకామణికి ఉపయోగిస్తున్నాం. పరకామణి విషయాలు వేరేచోట ప్రత్యేకంగా చర్చించుకొందాం.

ఇదే ఆస్థాన మండపంలోనే ఆ బంగారు వాకిలికి అటు ఇటు జయ విజయుల విగ్రహాలు ఉంటాయి. వాటికిరు వైపులా ఒక్కొక్క పెద్ద గంట ఉండేది. స్వామివారి నైవేద్య సమయంలో ఇద్దరు శ్రీవైష్ణవులు నైవేద్యం అయ్యేంత వరకూ ఆ గంటలు మ్రోగిస్తూనే వుండటం సంప్రదాయం. అందుకే ఈ మండపాన్ని మణి (ఘంటా) మండపం అని కూడా అంటారు. కాని ఇప్పుడు చూస్తే ప్రస్తుతం రెండు గంటలూ ఒకే చోట-అంటే ఉత్తర భాగాన ఉన్న గంటను కూడా దక్షిణ భాగాన ఉన్న గంట ప్రక్కకు మార్చి, ఒకే వైష్ణవుడు రెండు చేతులతో రెండు గంటలు మ్రోగించే పద్ధతి 1801-1831 మధ్యకాలంలో మొదలైంది. ఆ రోజుల్లో దేవస్థానం ఈస్ట్ ఇండియాకంపెనీ వారి పరిపాలనలో

యోగ నరసింహస్వామి



ఉండేది. స్నపన మండపంలోని కానుకల గంగాళాన్ని అక్కడ మధ్యగా అడ్డంగా ఉందని ఎక్కడకి మార్చాలి అని యోచనచేసి, ఇప్పుడు హుండీ, భద్రతా సిబ్బందికే స్థలం చాలదు, యాత్రికులు హుండీకి ప్రదక్షిణగా తిరగాలి. అందుకు అక్కడి నుండి గంటను తీసి ఆ గంటను కూడా దక్షిణ భాగాన ఉన్న గంట దగ్గరకు మార్చడం జరిగింది. అలా ప్రస్తుతం ఉన్న హుండీ స్థాపన జరిగింది. హుండీ పక్కన భద్రతా సిబ్బంది నిలబడేచోట పాతకాలంలో గంట ఉండేది. ఆ కాలానికే ఆస్థానమండపం బయటి స్తంభాలకు కటకాలు పెట్టి తలుపులు అమర్చడం కూడా జరిగింది.

విమాన ప్రాకారంలో ఈశాన్యంగా అరుగుమీద ఈ యోగనరసింహస్వామి ఆలయాన్ని చూస్తాం.

ఈ దేవాలయం 1330-31 సంవత్సరాల మధ్య కట్టబడి ఉండాలి. కొంచెం హడావుడిగా కట్టినట్లు అనిపిస్తుంది. ముస్లింల దాడి నుండి రక్షించేందుకు అహోబిల నరసింహుని లేదా షోలింగపురం నారసింహుని విగ్రహాలు భద్రపరచడానికి కట్టి ఉండవచ్చని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. కాని ఆ దేవాలయాల నుండి విగ్రహాలు ఇక్కడికి వచ్చినట్లులేవు. పురాణకాలంలో పుష్కరిణికి వెనుక భాగాన ఒక నారసింహ ఆలయం ఉండేదనీ, మహారుద్రుడు ఈ నారసిం హుని గురించే తపస్సు చేశాడనీ ఐతిహ్యం ఉంది. ఆ నార సింహుని విగ్రహాన్నే సంపంగి విమాన ప్రాకారాలు కడుతు న్నప్పుడు ఇక్కడికి మార్చి ఉండవచ్చని ఒక వాదన. ఇప్పుడు పుష్కరిణి వెనుక నరసింహదేవాలయం లేదు. లోపలవున్న ఈ యోగనారసింహుడు ఆ నారసింహుడై ఉండవచ్చు. తిరుమల దేవాలయంలోని అన్ని ఆలయాలు, విగ్రహాలతో పోలిస్తే అన్నిటికన్నా ఎత్తులో ప్రతిష్ఠ చేయబడిన మూర్తి ఇదే. కందాడై రామానుజ అయ్యంగారు 1469లో ఈ విగ్రహానికని నైవేద్యానికి దేవదేయం ఏర్పాటు చేశారు. కాని అదివరకు మనం చెప్పుకొన్నట్లు ఈ ఆలయంలో ఎవరి పేరున చేసినా అది వేంకటేశ్వరునికే. ఈ నరసింహుని పేరున శ్రీనివాసునికే లోపల నైవేద్యాలు - అలానే ఉత్థాన ద్వాదశినాడు ఈ నారసింహునికి అవతలివైపున ఉన్న వరదరాజు స్వామికి నైవేద్యానికని ఆలయ గుమాస్తాలు చేసిన దేవదేయం ప్రస్తావన కూడా ఒక శాసనంలో ఉంది.

ఘనంగా పంద్రాగస్టు పండుగ



అనకాపల్లి న్యూస్‌లీడర్ నెట్‌వర్క్: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. పంద్రాగస్టు పండుగలో పిన్నలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎక్కడ చూసినా మువ్వ న్నెల జెండా రెపరెపలాడింది. ఇక్కడి జోనల్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన వేడుకలకు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిధులుగా హాజరై జెండా ఎగురవేశారు. అనంతరం మహాత్ముని విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర మన్నారు. బ్రిటిష్‌పాల దుర్మార్గపు చెరల నుంచి భారతావనిని రక్షించే క్రమంలో ఎంతో మంది మహనీయులు తమ జీవితాలను అర్పించారన్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకునే దిశగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ షేక్ సుభాని, తహశీల్దార్ బి. వెంకట రమణ, తేదేపా నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, బుదిరెడ్డి చిన్న, గుత్తా ప్రభాకర చౌదరి, తాడి రామకృష్ణ, అవంతి మహేష్, పోల్నాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





వాసవీ బాల విహార్‌లో..


వాసవీ బాల విహార్ స్కూల్లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎఎంఎఎల్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు టి. హనుమంతరావు పతాకావిష్కర ణ చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేపీవీ రమణయ్య, ప్రిన్సిపల్ కె. శేషమ్మ, పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .


బాలకృష్ణ బస్‌స్టాప్ వద్ద....

పట్టణంలోని బాలకృష్ణ బస్‌స్టాప్ వద్ద గల ఆటో యూనియన్ వద్ద, నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, రింగురోడ్డు ఆటో యూనియన్ వద్ద, కస్పా వీధిలో జరిగిన స్వాతంత్ర వేడులకు మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్ హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు సూదికొండ మాణిక్యాలరావు, నానాజీ , ద్రాక్షారపు రమణ, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు .

వీవీ రమణ రైతుల భారతిలో..

ఇక్కడి వీవీ రమణ రైతు భారతిలో జెండా పండుగ ఘనంగా జరిగింది. విల్లూరి లక్ష్మణరావు, విల్లూరి పైడారావు, విల్లూరి రాము, భీశెట్టి కృష్ణ అప్పారావు, విల్లూరి సూరిబాబు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, కెప్టెన్





















అప్పారావు,కర్రి బలరాం,పి . ప్రసాద్ జాతీయ పతాకానికి గౌరవ వందనాన్ని సమర్పించారు. శ్రీ సత్యసాయి స్కూలు విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .

పట్టణ పోలీస్ స్టేషన్లో...

పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు డీఎస్పీ ఎంవీ రమణ ముఖ్య అతిధిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఎస్. విద్యాసాగర్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో...

జన సేన పార్టీ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన ప్రతినిధులు మళ్ల శ్రీను, శ్రీరామదాసు గోవింద్, దూలం గోపీ, వేలం నూకరాజు, అప్పికొండ గణేష్, భర్నికాన రాము తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు హాజరయ్యారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోలపర్తి శ్రీనివాసరావు, పీలా అచ్యుతరామారావు, గంగుపాం నాగేశ్వరరావు, కొణతాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్న హైస్కూల్లో...

పట్టణంలోని జీవీఎంసీ గవరపాలెం చిన్న హైస్కూల్లో జరిగిన వేడులకు ఎమ్మెల్యే పీలా గోవింద్ హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కెఎన్‌వి సత్యనారాయణ(పైసా), టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల జగ్గారావునాయుడు, ఉపాధ్యాయులు కాండ్రేగుల జనార్థన్, న్యాయవాది బుద్ద రమణాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఈసీఎస్‌లో....

కశింకోట ఆర్ఈసీఎస్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జి కొటాన అప్పారావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ బి. శ్రీనివాసరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కశింకోట ఎంపీడీఓ కార్యాలయంలో...

కశింకోట ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే పీలా గోవింద్ హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మలసాల ధనమ్మ , ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, టీడీపీ నాయకులు పెంటకోట రాము, మళ్ల సురేంద్ర,ఆడారి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి నికేతన్‌లో...

పట్టణంలోని ప్రపశాంతి నికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ దొడ్డి శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విలియమ్స్, ఐవీ రాధిక, డి. నళిని తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యాలయంలో...

పట్టణంలోని ఎన్టీఆర్ వైద్యాలయంలో, అనకాపల్లిలోని జేఎల్ స్కూల్, ఉపాధ్యాయ కళాశాలలో టీడీపీ నాయకులు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు పతాకావిష్కరణ చేశారు.అనంతరం స్వాతంత్ర పోరాటంలోని అమరులైన వారి వీరగాథలపై ఉపన్యసించారు .

రవీంద్ర భారతి స్కూల్లో...

రవీంద్ర భారతి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఈ సందర్భంగా సాహస కృత్యాలను ప్రదర్శించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

డైట్ కళాశాలలో....

డైట్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . వైస్ ప్రిన్సిపల్ కె. అమరేంద్ర పతకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...

అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ పురుషోత్తం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటుగా పలువురు డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

డీఏవీ పాఠశాలలో ....

పట్టణంలోని డీఏవీ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ యామిని పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీహరి, వైస్ ప్రిన్సిపల్ దుర్గారాణి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో...

పట్టణంలోని డీసీఎంఎస్‌లో చైర్మన్ ముక్కా మహలక్ష్మినాయుడు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామ్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.









కల్యాణగిరిపై...

ఇక్కడి కల్యాణగిరిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆలయ చైర్మన్ మేడిశెట్టి సత్తిబాబు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బోయిన నాగేశ్వరరావు, కోరుకొండ సాంబశివరావు, విల్లూరి రాజశేఖర్, లక్కురాజు అప్పారావు, అప్పారావు, మళ్ల భోగలింగం , అర్చకులు రేజేటి ధర్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘంలో...

పట్టణంలోని వర్తక సంఘం కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘ అధ్యక్షులు కోరుకొండ శరత్‌కుమార్, కార్యదర్శి కొణతాల లక్ష్మినారాయణ, కోశాధికారి దాడి విశ్వనాథం, పెంటకోట వెంకటరామారావు, ఆళ్ల మహలక్ష్మి నాయుడు, పూసర్ల సునీల్, బుద్ద శ్రీనివాసరావు , కెఎస్ఎస్ రవికుమార్, తాటికొండ వెంకట రమణ, కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువతామేలుకో సంస్థ ఆధ్వర్యంలో..

యువతా మేలుకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు జాజుల రమేష్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనకాపల్లి తహశీల్దార్ కార్యాలయంలో..

అనకాపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడులకు ఎమ్మెల్యే పీలా గోవింద్ ముఖ్య అతిధిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఎంఈఓ దివాకర్, తేదేపా నాయకులు కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భారత ఆహార సంస్థలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎన్ఏడీ: భారత ఆహార సంస్థ రామమూర్తి పంతులు పేట కార్యాలయములో స్వాతంత్ర దినోస్త్సు వేడుకలు మంగళవారం ఘనముగా నిర్వహించారు .యీ వేడుకలకు ముక్య అతిథిగా యాప్ సీఐ సభ్యుడు కొణతాల శ్రీనివాసరావు హాజరయ్యి జాతి పీత మహాత్మా గాంధీ చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకమును ఎగురవేశారు.

42 వార్డులో ...

స్థానిక జీవీఎంసీ 42 వార్డు యన్ .ఏ .డి జంక్షన్ లో స్వాతంత్ర దినోస్త్సు వేడుకలు ఘనముగా నిర్వహించారు. స్థానిక బీజీపీ 42 వార్డ్ అధ్యక్షుడు దాడి పురుషోత్తం రమేష్ ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమములో జండ వందనం తదనంతరం స్థానికులు కు ,కార్మి కులకు మిఠాయిలు పంచి పెట్టారు. యీ కార్యక్రమములో 67 వార్డు అధ్యక్షుడు వలీ రెడ్డి శ్రీనివస రావు జీసీ నాయుడు అశోక్, మురళి పాల్గున్నారు

ప్రియదర్శిని ఆటో రిక్షా స్టాండ్ కార్మికుల ఆధ్వర్య ములో స్వాతంత్ర దినోస్త్సు వేడుకలు నిర్వహించారు. ఈ జాతీయపతాక ఆవిష్కరణ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా 42 వార్డు మాజి కార్పొరేటర్ జియ్యని శ్రీధర్ హాజరయ్యి పతాక ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమములో వైటీఆర్ గ్రూప్ అధినేత యముజాల తిరుమల రావు తదితరులు ఉన్నారు.


67 వార్డులో ..

స్థానిక విశ్వ శాంతి సంక్షేమ సంగం ఆధ్వర్యములో బూచిరాజుపాలెం లో స్వాతంత్ర దినోస్త్సు వేడుకలు ఘనముగా నిర్వహించి పేదలకు అనాధలకు నిత్యా అవసర సరకులు పంపిణి చేసారు. ఈ కార్యాక్రములో సిహెచ్ జీవన్ కుమార్ నిర్వాహుకులు పాల్గున్నారు ..

40 వార్డు లో ..

స్థానిక జీవీఎంసీ 40 వార్డు లో స్వాతంత్ర దినోస్త్సు వేడుకలు నిర్వహించి జాతీయ పతాకమును స్థానిక నియోజవర్గం యం ఎల్ ఏ వి విష్ణుకుమార రాజు ముఖ్య అతిధిగా విచ్చేసి పతాక ఆవిష్కరణ చేసారు





గాజువాకలో వాడవాడలా హరే హరే కృష్ణ

గాజువాకః న్యూస్‌లీడర్ : సోమవారం కృష్ణాష్టమిని పురస్కరించుకుని గాజు వాకలో వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాజు వాక మండలపరిధి 60వ వార్డు డ్రైవర్స్ కాలనీలో గల ఎక్సలెంట్ పాఠశాల విద్యార్దులచే కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



పెదగం ట్యాడ మండల పరిధి నెల్లిముక్కు గ్రామంలో గల పులి భూలొకరెడ్డి నివాసం వద్ద హేపీడేస్ ప్లేస్కూల్ విద్యా ర్దుల సారధ్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదెపా నాయకులు పులి వెంకట రమణారెడ్డితో పాటుగా స్దానిక తాహశీల్దార్ పార్వతీశ్వరరావు పాల్గొని చిన్నారులను అభినందించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామరాజు, దేవాడ వరమహేశ్వరరావు, దొమ్మెటి అప్పారావు, యం పెంటారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పితామహుల త్యాగ ఫలమే..



గాజువాకః న్యూస్‌లీడర్ : ఎంతో మంది పితాహుల త్యాగ ఫలాలే దేశానికి స్వాతంత్ర్యం అని ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 71వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉరుకూటి అప్పల నాయుడు ఆద్వ ర్యంలో పాత గాజువాక కూడలి వద్ద రాజీవ్ మార్గ్ కూడలి వద్ద జాతీ య జెండాను రాజశేఖర్ ఆవి ష్కరించారు. ఈ కార్యక్ర మంలో సిటి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు, బెల్ ఇంటక్ కార్మిక నాయకులు, జనరల్ సెక్రటరీ ఉరుకూటి బాబూరావు, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో ఘనంగా 71వ స్వాతంత్ర్య వేడుకలు

గాజువాకః న్యూస్‌లీడర్: గాజువాకలో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. జివియంసి ఆద్వర్యంలో జోన్-5 కార్యాలయం ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోన్ కమీషనర్ ఆర్ సోమన్నారాయణ ఆద్వర్యంలో ముందుగా కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం అభివృద్ధి చెందిన దేశం కాదని అభివృద్ధి చెందుతున్న దేశంగా ముందుకు దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదెపా నేతలు పులి వెంకటరమణారెడ్డి, జివియంసి అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

తాహశీల్ధార్ కార్యాలయంలో....

స్దానిక తాహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్ వేణుగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిస్కరించారు. అటువంటి త్యాగమూర్తుల ప్రతిఫలాన్ని త్రీ ఒక్క పైరుడూ గుర్తించి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

దువ్వాడ పోలీస్టేషన్‌లో....

దువ్వాడ పోలీస్టేషన్, స్టీల్ ప్లాంట్ స్టేషన్‌లలో 71వ సాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మళ్ళ శేషు పాల్గోని జాతీయ పతాకాన్ని ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది, లా అండ్ ఆర్డర్ ఎస్ఐలు ,సిబ్బంది పాల్గోన్నారు.

పెదగంట్యాడలో.....

స్దానిక పెదగంట్యాడ తాహీశీల్దార్ కార్యాలయ ఆవరణలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో న్యూపోర్టు పోలీసులు, రెవెన్యూ అధికారులు, స్దానిక జిల్లా తెదెపా నాయకులు పులి వెంకటరమణా రెడ్డి, సిబ్బంది పాల్గోన్నారు.





కార్మిక, ప్రజావ్యతిరేక 279జీఓ రద్దు చేయాలి

8వ రోజు దీక్షలలో జీవీఎంసీ కార్మికులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ టిడిపి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల హక్కులను మరియు రాజ్యాంగ హక్కులను లాక్కుంటూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ 279 జీఓను తీసుకువచ్చిందని దీనిని కార్మికవర్గం, ప్రజలు మరియు మేధావులు త్రిప్పికొట్టాలని రాష్ట్ర మున్సిపల్ జెఎసి నాయకులు కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ రోజు దీక్షల్లో విశాఖ జిల్లా జివియంసి నుండి సిఐటియు మరియు ఎఐటియుసి కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ దీక్షలను ప్రారంభిస్తూ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు జీతాలు పెంచడానికి డబ్బులు లేవంటున్న చంద్రబాబు 25మంది పారిశ్రామిక వేత్తలకు 2100 కోట్ల రూపాయిలు రాయితీలు ఇచ్చాడనీ, 12రోజుల గోదావరి, కృష్ణా పుష్కరాలకు 4వేల కోట్లు ఖర్చుపెట్టాడని మరియు కాంట్రాక్టర్లకు పెరిగిన షెడ్యూలు రేట్ల ప్రకారం బిల్లులు చెల్లించాలని 22జీఓను తీసుకువచ్చిన చంద్రబాబు పారిశుధ్య కార్మికులకు 151జీఓను అమలు చేయడానికి మీనమేషాలు లెక్కిస్తున్నాడని అన్నారు. ఈ దీక్షలకు జెఎసి నాయకుడు ఎమ్.డేవిడ్ గారు అధ్యక్షత వహించారు. ఈ దీక్షల్లో ఏపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌ॥ అధ్యక్షులు పెతకంశెట్టి వెంకటరెడ్డి మాట్లాడుతూ పరిపాలనలో ప్రజల భాగస్వామం అని చంద్రబాబు పైకి చెబుతూ ప్రతి దానిలో ప్రయివేటు భాగస్వామ్యం చేస్తూ టిడిపి కాంట్రాక్టర్లకు (వర్కు కాంట్రాక్టు) పేరుతో పారిశుధ్య పనులను కట్టబెడుతున్నానన్నారు. సిబ్బంది తక్కువతో పనిభారం ఉన్నాసరే జివియంసిని దేశంలోని 500నగరాల్లో 2016లో 5వ ర్యాంకు, 2017లో 3వ ర్యాంకును పారిశుధ్య కార్మికులు సాధిస్తే కాంట్రాక్టర్లకు పారిశుధ్యపనులు అప్పగించడానికి అవసరం ఏమివచ్చిందని వెంకటరెడ్డి ప్రశ్నించారు. పౌరసేవలు- పారిశుధ్యం ప్రభుత్వ భాధ్యత అని రాజ్యాంగం చెబుతున్నది అని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఛైర్మన్ శ్రీ స్వతంత్ర కుమార్ గారు చెప్పారని ఇంతవరకు ఉన్న చట్టాలు చాలునని కొత్త జీఓ లు తేవల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి సూచనలు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఘోరమన్నారు. పౌర హక్కుల సంఘం నేత ఎస్.ఎస్. సి.బోస్ గారు మున్సిపల్ కార్మికుల దీక్షలకు సంఘీభావం తెలిపారు. జివియంసి ఎఐటియుసి నాయకులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జీఓ రద్దుచేసేవరకు పోరాడాలని అన్నారు. సిఐటియు నాయకులు ముడే నాగేశ్వరరావు, యు.రాజు, ఎస్.రమణ, జి.అప్పారావులు మాట్లాడారు. ధర్నా లో బాటీ, గురువులు, ఎమ్.ఈశ్వరరావు, బి.రత్నం, చైతు, సురేష్, విజయ, సూరిబాబు తదితరులు మరియు పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

శ్రీశారదాపీఠంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక శ్రీశారదాపీఠంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శాఖ భవనంలో గీతాచార్యుల విగ్రహాలకు వేదవిద్యార్థులచే నమ క,చమక ములతో పంచామృతాభిషేకాం గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీశారద పీఠం ఉత్తర పీఠాధిపతి బాలస్వామి, వేదవిద్యా ర్థులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

20న అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర



గోడ పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

భీమునిపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 20వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్టు అగ్రిగోల్డ్ కస్యూమర్ ఏపీ వెల్ఫేర్ అసోషియేన్ సభ్యుడు బాబూరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు గోడ పత్రికను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరుపిళ్ల పైడిరాజు, అల్లు బాబూరావు, ద్వార కృష్ణ, నాగోతి అప్పలరాజు, కానూరి సూర్యనారాయణ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. బస్సుయాత్రలో పాల్గొన దలచిన వారు 20వ తేదీ ఉదయం 10గంటలకు తరలిరావాలని కోరారు. పూర్తివివరాలకు 9704719240 లేదా 9885753371 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా తెలియజేసారు.

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కంచరపాలెంలో గల టీఆర్‌బీఎం డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి కళాశాల కరెస్పాండెంట్ బుద్ధ శివాజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఎగువేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు ఎ.రామచంద్రరావు, ప్రిన్సిపాల్ కె.నాగరాజు, అధ్యపకులు, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నా రు
న్యూస్‌లీడర్, కంచరపాలెం



మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ విశాఖపట్నం పోర్టు ఏరియాలో ఈరోజు పోర్టు నార్త్ గేటు వద్ద ఒడిశా స్టీవ్‌డోర్ లిమిటెడ్ ట్రాన్స్‌పోర్టు విభాగంలో క్లీనర్‌గా పనిచేస్తున్న చల్లగాలి ఏరిషా 30సం॥లు విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. కంపెనీ యాజమాన్యం కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా మృతదేహాన్ని మృతుని ఇంటికి (కంచరపాలెం)తీసుకునివెళ్ళి కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రయత్నం చేసారు. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక సిపిఎం పార్టీ నాయకులు 36వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీమతి ఈశ్వరమ్మగారు, సిఐటియు నాయకులు మృతుని ఇంటికి వెళ్ళి మృతిచెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కలిసి వన్‌టౌన్ వద్ద వున్న బిఎల్‌సి ఆఫీస్ వద్ద మృతదేహంతో ఆందోళన చేసారు. అనంతరం పోలీసులు సిఐటియు నాయకులకు అరెస్టుచేసి మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఆందోళనకు దిగడంతో యాజమాన్యం సిఐటియు నాయకులతో చర్చించి మృతుని కుటుంబానికి 2లక్షల 70వేలు నష్టపరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. దీంతో ఆందోళన విరమించారు.

దేశవ్యాప్త డిటెన్షన్ అమలు నిలుపుదలకు రాజ్యసభలో చర్చించాలి

టీఎస్సార్‌కు సీఆర్‌పీఎఫ్ వినతి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :దేశవ్యాప్త డిటెన్షన్ బిల్లును నిలిపివేయాలని కోరుతు ఏపీ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుకుడు గొండుశీతారం రాజ్యసభ సభ్యుడు టి సుబ్బిరామరెడ్డిని సిరిపురంలో ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ అధ్యక్షుడు గొండుశీతారం మాట్లాడుతూ కేంద్రమావవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి ప్రకాష్‌జవదేకర్ 5,8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు విద్యాహక్కు చట్టంలో సవరణలు తెస్తూ ఇటీవల కేంద్ర క్యాబినెట్‌లో తీర్మానం చేయడం భారత దేశంలోని యావత్ బాలల హక్కులకు విఘాతం కల్పిస్తున్నట్లే నన్నారు. దేశవ్యాప్త డిటెన్షన్ బిల్లు రాజ్యసభ వర్షాకాలం సమావేశాలలో తీర్మానానికి రానున్నందున దానిని వ్యతిరేకించి పేద, మధ్యతరగతి కుటుబాల కోట్లాది మంది విద్యార్థులకు హక్కుల ఉల్లంఘనగా భావించి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతు రాజ్యసభ్యుడు డాక్టర్ సుబ్బరామిరెడ్డిని కలిసి వినతి పత్రం అందించినట్టు ఆయన తెలిపారు. ఈ విషయం మిగితా సభ్యులతోను చర్చించి రాజ్యసభలో డిటెన్షన్‌పై తమ వాణి వినిపించేలా సహకారం అందిస్తామని టీఎస్సార్ తెలిపారు.



మోపాడలో స్వచ్ఛభారత్

విజయనగరం, న్యూస్‌లీడర్ :రఘు ఇనిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక మోపాడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో గల రహదారులు, పాఠశాలలు, దేవాలయాలతో పాటు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అవరణలను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్మన్ కలిదిండి రఘు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ చౌదరి, గ్రామ సర్పంచ్ రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కిరణ్‌కుమార్, శివశంకర్ ఆధ్వర్యంలో జరిగింది.



లీడర్ ఎంప్లాయిమెంట్ న్యూస్

ఐబీపీఎస్ - 3562 పీవో పోస్టులు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ (సీడబ్ల్యూఈ పీవో/ఎంటీ-VII) ద్వారా ప్రొబేషనరీ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వివరాలు.......
ప్రొబేషనరీ ఆఫీసర్స్ (సీడబ్ల్యూఈ పీవో/ఎంటీ-VII): 3562 పోస్టులు
అర్హతలు: ఏదైనా డిగ్రీ ఉండాలి.
వయసు: 01.08.2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. 02.08. 1987 - 01.08.1997 మధ్య జన్మించి ఉండాలి.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఎంపిక విధానం: ఆన్‌లైన్ (ప్రిలిమినరీ, మెయిన్స్) రాతపరీక్షల ఆధారంగా ఎంపికచేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
ముఖ్యమైన తేదీలు...
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 16.08.2017.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 05.09.2017.
ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు ప్రక్రియ: 16.08.2017 - 05.09.2017.
ప్రీ-ఎగ్జామ్ ట్రైనింగ్ కాల్‌లెటర్ డౌన్‌లోడ్: సెప్టెంబరు 2017లో.
ప్రీ-ఎగ్జామ్ ట్రైనింగ్ పరీక్ష తేది: 23.09.2017 - 29.09.2017
ప్రిలిమినరీ పరీక్ష(ఆన్‌లైన్) కాల్‌లెటర్ డౌన్‌లోడ్: సెప్టెంబరు 2017లో.
ప్రిలిమినరీ పరీక్ష(ఆన్‌లైన్) తేదీ: అక్టోబరు 07, 08, 14, 15 తేదీల్లో.
ప్రిలిమినరీ పరీక్ష(ఆన్‌లైన్) ఫలితాలు: అక్టోబరు 2017.
మెయిన్ ఎగ్జామ్ (ఆన్‌లైన్) కాల్‌లెటర్ డౌన్‌లోడ్: నవంబరు 2017.
మెయిన్ ఎగ్జామ్ (ఆన్‌లైన్) తేది: 26.11.2017
మెయిన్ ఎగ్జామ్ ఫలితాలు: డిసెంబరు 2017.
ఇంటర్వ్యూ కాల్‌లెటర్ డౌన్‌లోడ్: జనవరి 2018.
ఇంటర్వ్యూ తేది: జనవరి/ఫిబ్రవరి 2018.
ప్రొవిజినల్ అలాట్‌మెంట్: ఏప్రిల్ 2018.

ముంబయి పోర్ట్ ట్రస్టులో 56 స్పోర్ట్స్ ట్రైనీ పోస్టులు

ముంబయి పోర్ట్ ట్రస్టు స్పోర్ట్స్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వివరాలు...
స్పోర్ట్స్ ట్రైనీ: 56 పోస్టులు
విభాగాలు: అథ్లెటిక్స్-05, షటిల్ బ్యాడ్మింటన్-03, బాడీబిల్డింగ్-02, క్రికెట్-08, ఫుట్ బాల్-09, హాకీ-09, కబడ్డీ-07, టేబుల్‌టెన్నిస్-02, వాలీబాల్-06, వెయిట్ లిఫ్టింగ్-05.
అర్హత: నిబంధనల ప్రకారం.
వయోపరిమితి: 10.08.2017 నాటికి 18 - 26 సంవత్సరాల మధ్య ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.
ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ద్వారా.
చివరితేది: 31.08.2017.
చిరునామా: office of Mumbai Port Trust Sports Club,
2nd Floor, Railway Manager building,
Ramjibhai Kamani Marg,
Near Vasant Hotel,
Ballard Estate,
Mumbai - 400 001.

ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో 21 సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు

ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వివరాలు...
సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్): 21 పోస్టులు (పురుషులు - 18, స్త్రీలు-03)
అర్హత: ప్రభుత్వ నిబంధనల ప్రకారం.
జీతం: రూ.35,400 - రూ.1,12,400.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 22.09.2017.

యూపీఎస్సీ సీడీఎస్ - 414 ఖాళీలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆర్మీ, నేవీ, వాయుసేనల్లోని ఆఫీసర్ స్థాయి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వివరాలు........
కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (2), 2017
మొత్తం ఖాళీలు: 414
ఇండియన్ మిలటరీ అకాడమీ, డెహ్రాడూన్ - 100 ఖాళీలు
ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమళ - 45 ఖాళీలు
ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్ - 32 ఖాళీలు
ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ, చెన్నై - 225 ఖాళీలు
ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ, చెన్నై (ఎస్ఎస్‌సీ విమెన్ నాన్ టెక్నికల్ కోర్సు) - 12 ఖాళీలు
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత.
వయసు: 20 -24 ఏళ్ల మధ్య ఉండాలి (అకాడమీ ఆధారంగా మారుతుంది)
ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా.
రాతపరీక్ష తేది: 19.11.2017
దరఖాస్తు: ఆన్‌లైన్
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 08.09.2017

ఐఐఎస్ఈఆర్‌లో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్

పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ తదితర పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టుల వివరాలు.......
1) జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీ స్కిల్): 16 పోస్టులు
2) ల్యాబొరేటరీ టెక్నీషియన్: 01
అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ/ బీఎస్సీ (ఫిజిక్స్)/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు సంబంధిత రంగంలో అనుభవం ఉండాలి.
వయసు: 33 ఏళ్లకు మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 31.08.2017

శ్రీకాకుళం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఖాళీలు

శ్రీకాకుళంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టుల వివరాలు.........
ప్రొఫెసర్
మొత్తం పోస్టుల సంఖ్య: 05
విభాగాలవారీ ఖాళీలు: లా - 1, సోషల్ వర్క్ - 1, బయోటెక్నాలజీ - 1, మ్యాథమేటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1.
అర్హత: యూజీసీ నిబంధనల ప్రకారం.
దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తుకు ఇతర ధ్రువపత్రాలు జతచేసి పోస్టులో పంపవచ్చు లేదా నేరుగా వర్సిటీలో ఇవ్వవచ్చు.
చివరి తేది: 29.08.2017
చిరునామా: Registrar, Dr.B.R.Ambedkar University,
Etcherla,
Srikakulam Dist,
Andhra Pradesh, PIN: 532410.

నిట్, రూర్కెలాలో 203 టీచింగ్ పోస్టులు

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వివరాలు...
లిపోస్టుల సంఖ్య: 203
1) ప్రొఫెసర్
2) అసోసియేట్ ప్రొఫెసర్
3) అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బీటెక్/బీఈ/ బీఆర్క్/ఎంఆర్క్/ఎంబీఏ/ పీజీడీబీఎంతోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ ఉండాలి.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 11.09.2017.
ఎంపిక విధానం: రాతపరీక్ష, టెక్నికల్ & పర్సనల్ ఇంటర్వ్యూ.

శ్రీలంకలోని పాడుబడిన విమానశ్రయంపై భారత్ కన్ను



శ్రీలంక:

విమానాల రాకపోకలు లేకపోవడంతో ఖాళీగా.. ఇంకా చెప్పాలంటే దాదాపుగా పాడుబడే స్థితికి చేరుకున్న ఓ విమానాశ్రయం కోసం భారత్ ఏకంగా 205 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడి పెడుతోంది. అది కూడా స్వదేశంలో కాదు.. శ్రీలంకలో. దట్టమైన అటవీ ప్రాంతంలో, లంక సర్కారే నిర్వహణ భారం మోయలేక చేతులు ఎత్తేసిన ఎయిర్‌పోర్ట్‌ను తన అధీనంలో ఉంచుకోవాలని ఇండియా ఎందుకు భావిస్తోంది..? అసలు అది మనకు ఏ మాత్రం ఉపయోగపడ నుందో తెలియాలంటే.. ఈ వార్త చదవాల్సిందే..


మనకు పొరుగున ఉన్న శ్రీలంకకు పర్యాటక రంగం ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. అంతర్జాతీయ పర్యాటకుల రాకపోకలు పెరగడంతో కొలంబో ఎయిర్‌పోర్ట్ మీద ఒత్తిడి పెరిగింది. దీంతో ఆ దేశం మరో విమానాశ్రయాన్ని నిర్మించింది. అది కొలంబో దగ్గర్లో అయితే జనాలకు ఉపయోగకరంగా ఉండేది. కానీ దేశ రాజధానికి 250 కి.మీ. దూరంలోని దక్షిణ హంబన్‌టోట జిల్లాలో దీన్ని నిర్మించింది. ఇందుకు చైనాకు చెందిన ఎగ్జిమ్ బ్యాంకు 209 మిలియన్ డాలర్ల రుణాన్ని అందజేసింది. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేస్తే.. దగ్గర్లోనే నౌకాశ్రయం ఉంది కాబట్టి.. ఆ ప్రాంతం రూపురేఖలే మారతాయని లంక ప్రభుత్వం భావించింది. కానీ మారుమూల ప్రాంతం కావడంతో ఆ విమానాశ్రయానికి వచ్చేందుకు ప్రయాణికులతోపాటు విమానయాన సంస్థలు కూడా ఆసక్తి చూపలేదు. దీంతో రోజుకు ఒకట్రెండు విమానాలు వచ్చిపోవడం మినహా ఆ ఎయిర్‌పోర్ట్ ఖాళీగా ఉంది.

ఇక విమానాల రాకపోకలు లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు కదా.. ఆర్థికంగా దాని నిర్వహణ లంక ప్రభుత్వానికి తలకు మించిన భారమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ వల్ల వచ్చిందేం లేకపోగా.. చైనాకు చెందిన ఎగ్జిమ్ బ్యాంకుకు ఏ క్షణమైనా 190 మిలియన్ డాలర్ల మేర బకాయిలను చెల్లించాల్సిన పరిస్థితి. దీంతో ఎవరైనా ఈ విమానాశ్రయాన్ని తీసేసుకుంటారా అని లంక ఆశగా ఎదురు చూస్తోంది. చైనా కంపెనీలు కొన్ని ముందుకొచ్చినా.. అది కార్యరూపం దాల్చలేదు. తాజాగా భారత్ రంగంలోకి దిగింది. మేం 205 మిలియన్ డాలర్లు ఇచ్చేస్తాం.. 40 ఏళ్లపాటు ఎయిర్‌పోర్టులో మాకు 70 శాతం వాటా ఇవ్వండంటూ భారత్ తన ప్రతిపాదనను శ్రీలంక ముందు ఉంచింది. ఇప్పటికే ఈ ప్రతిపాదనకు శ్రీలంక పౌర విమానయాన శాఖ మంత్రి అంగీకరించారు. ఇక కేబినెట్ ఓకే చెబితే సరి. మరి విమానాల బదులు ఈగలు టేకాఫ్ అవుతున్న ఈ ఎయిర్‌పోర్టు కోసం మనదేశం వేల కోట్లు ఎందుకు గుమ్మరిస్తోంది అనే కదా మీ అనుమానం. అక్కడికే వస్తున్నాం..

శ్రీలంకలోని హంబన్‌టోట నౌకాశ్రయాన్ని అభివృద్ధి చేసిన చైనా.. అందులోని 70 శాతం వాటాను 99 ఏళ్లపాటు లీజుకు తీసుకుంది. భారత్ నిరసన వ్యక్తం చేస్తున్నా.. ఆర్థిక కారణాల రీత్యా చైనాతో లంక ఒప్పందం కుదుర్చుకోవాల్సి వచ్చింది. దాన్ని ఎగుమతులు, దిగుమతుల కోసం వాడుకుంటాం అని చైనా పైకి చెబుతున్నా రేపటి రోజున తన యుద్ధ నౌకల్ని అక్కడ ఉంచదనే గ్యారంటీ లేదు. దీంతో శ్రీలంక గడ్డపై చైనా రూపంలో తనకు ఎదురవుతున్న ముప్పును అడ్డుకునేందుకు భారత్ అవకాశం కోసం ఎదురు చూస్తోంది.

సరిగ్గా ఈ సమయంలోనే లంక ఎయిర్‌పోర్ట్ గురించి భారత్‌కు తెలిసింది. దీంతో హంబన్‌టోట డీప్ సీ పోర్టుకు కేవలం అర గంట ప్రయాణ దూరంలో ఉన్న ఈ విమానాశ్రయాన్ని సొంతం చేసుకునేందుకు రంగంలోకి దిగింది. అంటే మనల్ని దెబ్బ కొట్టడానికి లంక గడ్డ మీద అడుగు పెట్టిన చైనాను.. అదే గడ్డ మీద నిలువరించేందుకు ఇది ఆయుధం కానుందన్నమాట. అందుకే భారత్ ఈ ఎయిర్‌పోర్ట్‌ను సొంతం చేసుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇదొక్కటే కాదు.. దక్షిణాసియాలో చైనా ప్రాబల్యానికి చెక్ పెట్టేందుకు.. లంకలోని త్రికోమలి పోర్ట్‌ను అభివృద్ధి చేసేందుకు కూడా భారత్ సిద్ధమవుతోంది. జపాన్‌తో కలిసి ఆసియా–ఆఫ్రికా ప్రాంతంలో మౌలిక సదుపాయల ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తోంది.

'డోక్లాం యుద్ధం'లో ఇండియాదే విజయం!



న్యూఢిల్లీ:

డోక్లాం ప్రాంతం విషయమై భారత్, చైనా మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. దశాబ్దాల తర్వాత భారత సైన్యం చైనా ఆర్మీకి దీటుగా బదులిస్తోంది. చైనా పదే పదే బెదిరింపులకు దిగినా.. వెనుకడుగు వేయకుండా డ్రాగన్‌ను కట్టడి చేస్తోంది. మాతో యుద్ధం మీకే నష్టమంటూ చైనా బెదిరింపు స్వరంతో మాట్లాడినా.. భారత్ ఏమాత్రం చేతలతో తనేంటో చేసి చూపుతోంది. భారత్‌ను బెదిరించేందుకు సరిహద్దుల వెంబడి సైన్యాన్ని మోహరించి హడావుడి చేసిన చైనా తర్వాత వెనక్కి తగ్గింది. దక్షిణ చైనా సముద్ర పొంత దేశాలను బెదిరించినట్లుగానే భారత్‌తోనూ వ్యవహరించాలన్న చైనా వ్యూహం బెడిసికొట్టింది.

ఒక్క చైనా దగ్గరే కాకుండా.. భారత అమ్ముల పొదిలోనూ అణ్వాయుధాలు ఉండటంతో.. మన సైన్యం ఎంత మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇప్పటి వరకూ పాకిస్థాన్‌తోనూ వ్యవహరించనంత కఠినంగా ఇండియా తమ పట్ల దూకుడుగా వ్యహరించడం చూసి చైనా నివ్వెరపోయింది. వాస్తవానికి భారత్ ఇంతలా దూకుడు చూపుతుందని చైనా నాయకత్వం అంచనా వేయలేకపోయింది. అందుకే మాటల రూపంలో తన అసహనాన్ని వ్యక్తం చేస్తోంది. డోక్లాం విషయంలో ఇండియా ఎంతటి పట్టుదలతో ఉందో అర్థమయ్యాక.. డ్రాగన్ కాస్త మెత్తబడుతోంది. మనతో పెట్టుకుంటే అతి పెద్ద మార్కెట్‌ను కోల్పోవాల్సి వస్తుందనే విషయం చైనాకు బాగా తెలుసు. మళ్లీ మనలాంటి మార్కెట్ దొరకడం ఆ దేశానికి అసాధ్యం. అందుకే యుద్ధానికి కౌంట్‌డౌన్ షురూ.. అంటూ రంకెలేసిన చైనాపై భారత్ ఒక్క బుల్లెట్ కూడా కాల్చకుండానే విజయం సాధించింది. కాకపోతే.. చైనాతో ఇంతకు మించి గొడవకు దిగితే.. మనకూ ఇబ్బందికరమే. న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్‌లో సభ్యత్వం దక్కకుండా డ్రాగన్ మనకు మోకాలడ్డే అవకాశం ఉండనే ఉంది. ఏదేమైనా డోక్లాంలో భారత్ విజయం సాధిస్తోంది. చైనా బెదిరింపులను ఖాతరు చేయకుండా భారత్ సాధించిన గెలుపు ఇది.





ఆగస్టు 15, 1947 స్వతంత్ర్యదినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్‌లో వెలువడిన ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక దినపత్రికలు

విదేశాలకు వెళ్తున్నానని ఇంట్లో వాళ్లతో చెప్పి..



తిరుమల:

విదేశాలకు వెళుతున్నానని ఇంట్లోవాళ్లతో చెప్పి ఓ వ్యక్తి తిరుమలలో తిష్ఠ వేశాడు. ఏడాది కాలంగా కొండపై ఉంటున్న తమిళనాడువాసిని తిరుమల పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. తమిళనాడులోని విరుదునగర్ జిల్లా పడందల్ గ్రామానికి చెందిన పి.కుమార్‌కు అయిదేళ్ల కిందట నిర్మల అనే యువతితో వివాహమైంది. వీరికి రెండేళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. కుమార్.. గత ఏడాది అక్టోబరులో ఖతార్‌లో ఉద్యోగం చేయ డానికి వెళుతున్నానంటూ నిర్మలకు చెప్పి బయలు దేరాడు. చెన్నై విమానాశ్రయానికి వెళ్లి కుమార్‌కు ఘనంగా వీడ్కోలు చెప్పారు. కానీ, ఆ తర్వాత నుంచి భర్త నుంచి ఎలాంటి సమాచారం లేదు. దీంతో ఆందోళన చెందిన నిర్మల అక్కడి ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. అయినా.. అతడి గురించి ఎలాంటి ఆచూకీ దొరకలేదు. ఇదిలా ఉండగా.. లడ్డూలను బ్లాక్‌లో విక్రయిస్తున్నాడనే కారణంతో 2 రోజుల కిందట తిరుమల పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతణ్ని గట్టిగా ప్రశ్నించగా.. తన పేరు కుమార్ అని, తమిళనాడుకు చెందినవాడినని చెప్పాడు. పోలీసులు అతడి కుటుంబ సభ్యులతో మాట్లాడగా.. అసలు విషయం తెలిసింది. కుమార్ భార్యతో పాటు, అతడి తల్లిదండ్రులు తిరుమలకు రాగా.. పోలీసులు అతణ్ని వారికి అప్పగించారు. కుమార్‌ను చూడగానే అతడి కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. అతడు ఎందుకిలా చేశాడనే విషయం తెలియాల్సి ఉంది.

శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా ఆమోదం



అమరావతి:

ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా ఆమోదం పొం దింది. కేవలం పదిరోజుల్లోనే ఆయన రాజీనామాను అసెంబ్లీ కార్యదర్శి ఆమోదించారు. టీడీపీ నుంచి వైఎస్ ఆర్‌సీపీలో చేరుతున్న సందర్భంగా నైతిక విలువలకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి శిల్పా చక్రపాణిరెడ్డి రాజీ నామా చేశారు. ఉదాత్తమైన విలువలను కాపాడాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన సూచన మేరకు చక్రపాణిరెడ్డి తన పదవిని వదులుకున్నారు.

అదే టీడీపీలో చేరిన 'ఫిరాయింపు' ఎమ్మెల్యేలు ఏమాత్రం విలువలకు కట్టుబడకుండా పదవిలో కొనసా గుతున్న సంగతి తెలిసిందే. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు టీడీపీ సర్కారు ఏకంగా మంత్రి పదవులు కట్టబెట్టడం విమర్శలకు తావిస్తోంది. మరోవైపు ప్రజాతీర్పు ఉల్లంఘించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ వైఎస్ఆర్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లోనే ఉంది. ఈ పిటిషన్‌పై చర్యలు తీసుకోవడానికి ఒకవైపు మీనమేషాలు లెక్కబెడుతుండగా.. మరోవైపు విలువలకు కట్టుబడిన శిల్పా చక్రపాణి రాజీనామా ఆమోదం పొందడం గమనార్హం.

పురస్కార గ్రహీతలు వీరే..

జిల్లా అధికారులు..

సి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం
ఎ. కల్యాణ చక్రవర్తి, ప్రాజెక్ట్ డైరెక్టర్, డిడబ్ల్యూఎ, విశాఖపట్నం
జి నాగమణి, జిల్లా విద్యాఅధికారి (ఎఫ్ఎసి), విశాఖపట్నం
టి.వి. సూర్యప్రకాష్, సూపర్‌టెండింగ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, విశాఖపట్నం
జి. అర్జున, సూపర్‌టెండెంట్, కేజీహెచ్ హాస్పటల్, విశాఖపట్నం
ఎ. రాధా రాణి, సూపర్‌టెండెంట్, గవర్నమెంట్ హాస్పటల్ ఫర్ మెంటల్ కేర్
ఆర్. జెని గోల్యాప్, డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి, విశాఖపట్నం
ఎస్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, విశాఖపట్నం
తాలూరి రవి కుమార్, గవర్నమెంట్ ప్లీడర్

డిప్యూటీ కలెక్టర్స్...

ఎం.వి.గోవింద రాజులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ ఎ), స్టీల్‌ప్లాంట్, విశాఖపట్నం
ఎం.వి. సూర్యకల, రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి
డి. వేణు గోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (టీ డబ్ల్యూ) & ఆర్‌డిఓ, పాడేరు (ఎఫ్ఎసి)
డాక్టర్ ఎ. సిరి, సీఈవో, ఎస్‌టీవీఐఎస్, విశాఖపట్నం
డి. పరిమళ గాంధీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ల్యాండ్ ప్రొడక్షన్, విశాఖపట్నం
ఎం. రాజేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కెఆర్‌ఆర్‌సి, విశాఖపట్నం
జి. జవర్‌లాల్ నెహ్రూ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సివిల్ డిఫెన్స్, విశాఖపట్నం
ఎ. సుబ్బరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఎ), ఎన్‌హెచ్5, విశాఖపట్నం
సిహెచ్ సత్తిబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (ఎల్ఎ), ఏపీఐఐసి, విశాఖపట్నం
బి.వి.రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (ఎల్ఎ), ఎన్ఏఓబి, యలమంచిలి
కె.పద్మలత, డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్, (క్లాస్–ఐ) విశాఖపట్నం పోర్ట్

రెవెన్యూ డిపార్ట్‌మెంట్..

బి.ఎస్. ప్రకాష్‌రావు, పి. నరసింహామూర్తి, బి.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.రామలక్ష్మి, బి.వి. రామణి, పి. రామారావు, కె.వి. ఈశ్వరరావు, బి.రవికుమార్, కె.వి.ఎస్.రవి, పి.సేష శైలజ, పి. అంబేద్కర్, పి. ఉమామహేశ్వరరావు, డి. సీతారామరాజు, పి. లచ్చ పాత్రుడు, ఎ. వేణు గోపాల్, యలమంచిలి గణేష్, బి. రవిశంకర్, సీహెచ్ రవికృష్ణ, డి. రమ, కె.ఇ. రాజా, ఐ. రమణ, ఆర్, రఘురాం, టి. దివ్య, బి. విజయకుమారి, బి. శ్రీవాణి, బార్గవ వెంకటేష్, ఆశాజ్యోతి, డి.లక్ష్మికాంత్, ఎం.వి.సుబ్బారావు, డి.వి.లక్ష్మి, కె. మాధవస్వామి, బి.రాజు, ఎస్.కిరణ్, ఎస్.కె.ఖాధర్‌బాబా, ఎస్.రవి, కె. శ్రీనివాసరావు, ఎం. రమేష్,

ఎంపీడీవోలు..

కె.హరిప్రసాద్‌రావు, ఇ. సందీప్, ఆర్. పూర్ణిమ, ఎమ్. సువర్ణరాజు, ఉమామహేశ్వరరావు, ఎన్.రమేష్‌రమణ,

జీవీఎంసీ..

పి. ఆనందరావు, బి. సుధాకర్, కె.రాజారావు, ఎస్. వెంకటీ, ఓ. సూర్యనారాయణ, జి.శ్రీనివాస్, డి.ఎస్ఎస్ కుమార్, చంద్రశేఖర్, డి.శ్రీనివాస్, ఎ.వి. బ్రహ్మానందం, కె.వి.సుబ్బారావు

వుడా విభాగం....

భవానీ శంకర్, బలరాముదు రాజు, పి దేవి కుమారి, ఎం.వి.ఎస్.రెడ్డి, దేవి ప్రసాద్ పాత్రో, ప్రసాద్, నానా బాబు, కె సూర్యనారాయణ రాజు.

వ్యవసాయ శాఖ...

రాజు బాబు, బి. విజయ ప్రసాద్, ఉమాప్రసాద్, మాధురి, చిట్టిబాబు, తవిటన్న బాబు, పాండురంగారెడ్డి, ఆదిత్యం,

ఆంధ్ర మెడికల్ కాలేజ్

డాక్టర్ పద్మావతి, డాక్టర్ సి.శివ కల్యాణి, వేగినిగిరి రాజు.

ఏపీఈపీడీసీఎల్ విభాగంలో...

బి.వేదమూర్తి, ఎస్.వి.ఎస్.రామమూర్తి, కె.శేషగిరి కుమార్, కె.స్వర్ణలత, ఎం.శ్రీనివాసరావు, ఎస్.కె.జిలానిభాష,

ఏపీఎస్‌ఆర్‌టీసీ...

జి.సత్యనారాయణ, రేపాక వెంకటరామకృష్ణ.

బీసీ వెల్ఫేర్ విభాగం..

ఎం.నర్సింహులు, బి.ప్రభాకర్, పి.కె.వి.ఎస్.నరసింహారావు, ఎస్.రామచంద్రుడు.

సివిల్ సప్లయిస్ విభాగం....

కె.భాస్కరరావు, ఎస్.అనిత.

కమర్షియల్ టాక్సెస్ విభాగం...

పి.శ్రీనివాసరావు, కె.గోవర్ధనరావు, కె.దుర్గాసురేఖ, ఎ.కల్యాణి, బి.వి.వాణి ప్రసాద్, ఎల్.పద్మావతి, పి.శ్వేత, డి.ప్రతిభాదేవి, బి.శివప్రకాష్, కె.ప్రశాంత్ భూషణ్, పి.మిన్నరాజు, సిహెచ్. కనక రాజేష్, డి.శాంతిస్వరూప్, పి.ఈశ్వరరావు,

కో–ఆపరేటివ్ విభాగం

కె.మంజువాణి.

జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ..

కె.శారద, అల్లు సత్యనారాయణ,

జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు..

కె.అశోక్‌కుమార్, వై.శ్రీనివాసరావు.

డిస్ట్రిక్ వాటర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ..

డి.వి.మల్లిఖార్జునరావు, ఎం.శ్రీనివాస్, వి.శంకరరావు, బి.కిషోర్, కె. విశ్వనాథం, కె. హేమలత, కె.వెంకటపార్థసారది, కె. అజేయ్‌కాంత్, కె.వి.శాస్త్రీ, టి. శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి, ఎం. వెంకటరమణ, ఆర్. సన్యాసిరావు, పి.స్వాతి, పి.కె.పి. ప్రసాద్, జి.నానిబాబు, కె. రామునాయుడు, ఎల్.సి. చంటిబాబు, కె.చిరంజీవి.

డీఆర్‌డీఆర్ విభాగం..

బి.రమేష్, పి.వెంకటలక్ష్మి, బి.డి.తిలక్, సీహెచ్ వరప్రసాద్, పి.రమణ, ఈ వెంకట్రావు, వై.లక్ష్మీ, యు.జగన్మొహన్‌రావు, బి.వి.అప్పలరాజు, జి.బాబ్జీ, యూ.నారాయణ

దేవాదాయ శాఖ విభాగం

కె.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ పరమహంస, బి.రాంబాబు, బివి రమణమూర్తి.

ఎడ్యూకేషన్ విభాగం

కె. జగన్నాథరావు, ఇ. కృష్ణచైతన్య, పి.వి.ఎ.వర్మ, సిహెచ్ సత్యనారాయణ.

ఫారెస్ట్ విభాగం...

కె. స్వర్ణలత, సీహెచ్ దుర్గా ప్రసాద్, వి.వి.ఎస్.కె. వర్మ, సీహెచ్ రవి ప్రసాద్, కె. వినోద్‌కుమార్, జి. అప్పారావు.

వైద్య, ఆరోగ్య విభాగం...

ఎల్.బి.ఎస్.హెచ్. దేవి, పి.రత్నకుమారి, డాక్టర్. ఎల్.పావని, ఎన్.శివకుమార్, బి.కన్నతల్లి, కె.శ్రీనివాసరావు, డాక్టర్ జి.అర్జున, డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం, ఎం.వేణుగోపాలరావు, హరిప్రతాప్,

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్...

ఎన్.వి.వి.సత్యనారాయణ, కె.వి.గోపాల కృష్ణ,

పోలీసు విభాగం (నగర పోలీసు కమిషనరేట్ పరిధి)

బి.వి.ఎస్.నాగేశ్వరరావు, వై.గోవిందరావు, టి.వి.ఆర్.కె.కుమార్, ఎస్.రామమూర్తి నాయుడు, కె.పృథ్వీరాజు, కె.సూర్యనారాయణ, కె.రామారావు, సిహెచ్.రాజులనాయుడు, కె.పైడపునాయుడు, టి.లక్ష్మి, వై.కె.కిషోర్‌కుమార్, ఎ.వి.నారాయణ, సిహెచ్.తిరుపతిరావు, సిహెచ్. సింహాద్రినాయుడు, కె.వైకుంఠరావు, సిహెచ్.ఉమాకాంత్, జె.ధర్మేంద్ర, ఎస్.రమేష్, కొల్లి సతీష్, కె.సన్యాసిరావు, టి.రాజా సుబ్రహ్మణ్యం, జి.నరసింగరావు, ఎ.బానోజీరావు, కె.కాలిదాస్, పి.రాజారావు, డి.రాజేశ్వరరావు, వై.వెంకటరావు, ఎ.నాగేశ్వరరావు, ఆర్.ఎస్.ఆచార్యులు, షేక్ ఖాదర్, వై.శంకర్‌రెడ్డి, టి.రాము, ఎం.సీతాపతరావు, ఎం.యు.మహేశ్వరరావు, ఇ. శేషు గోవింద, సిహెచ్.చిన్నారెడ్డి, ఎం.దుర్గారావు, టి.తారకేశ్వరరావు, ఆర్.ఎం.ఆర్ భూషణ్, ఎస్.జె.జ్యోతి, ఎం.సుధాకర్, జి.రామకృష్ణరెడ్డి. డి.రమణమూర్తి, ఎం.గోవిందరావు, డి.ఎల్.గోవిందరావు, ఎం.లీలాప్రసాద్, ఎం.రాజేష్, టి.శంకరావు, టి.సుధాకర్, కె.గంగరాజు, యు.కొర్లయ్య, ఎ.రమణమూర్తి, సిహెచ్.ప్రభాకర్‌రావు, నజీర్ అబ్దుల్, కె.శివప్రసాద్, సిహెచ్.ధర్మానందన, వి.పద్మ, బి.సురేష్, బి.గోపి, ఎన్.అప్పలరాజు, యు.బాబాజీ, బి.నరసింహామూర్తి, సిహెచ్.రామచంద్రరెడ్డి, ఎ.చినబాబు, వి.వి.ఎస్.ప్రసాద్, జి.ప్రకాష్. డి.శ్రీనివాసరావు, కె.ఎల్.కుమార్, డి.భాస్కరరావు, ఎల్.రమేష్‌బాబు, కె.వి.ఎల్.ఎన్.ప్రసాద్, కె.రాజేష్, ఎం.డి.అజీజుద్దీన్, ఎస్.హరికిశోర్. టి.రమేష్, ఎన్.వి.లక్ష్మి, ఎం.విజయ్‌కుమార్, సిహెచ్.సంతోష్‌కుమార్, ఎల్.లక్ష్మణ.

రవాణా విభాగం..

అమీర్ హుస్సేన్ ఖాన్, జె.వి.ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్. వి.కల్పన

జిల్లా ప్రజాపరిషత్..

ఎ.వి.ఎస్.ఆర్.మూర్తి, వి.ఎన్.వి శ్రీనివాస్, సిహెచ్.వి.రమణ,

నీటిపారుదల విభాగం..

బి.రాజేష్, డి.రాజేష్, కె.విశ్వతేజ, కె.శ్రీనివాస్, పి.ఈశ్వరీబాయ్.

సోషల్ వెల్ఫేర్ విభాగం..

కె.రామారావు, పి.వి.ఎస్.ఎస్.జయలక్ష్మి

రోడ్లు, భవనాల శాఖ..

టి.మురళీకృష్ణ, ఎం.సత్యవాణి

ఏ హాల్లో ఏ సినిమా



వీ మ్యాక్స్–1		జయ జానకి నాయక
వీ మ్యాక్స్–2		దర్శకుడు
వీ మ్యాక్స్–3		ఇదేం దెయ్యం
లీలామహల్	(2562480)	లై
శ్రీకన్య	(2720709)	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ		నేనే రాజు నేనే మంత్రి
మెలోడి	(2565994)	లై
సంగం	(2747150)	నక్షత్రం
శరత్	(2747151)	జయ జానకి నాయక
జగదాంబ	(2564796)	ఫిదా
రమాదేవి	(2564796)	జయ జానకి నాయక
శారద	(2564796)	నేనే రాజు నేనే మంత్రి
జోతి	(2788788)	నేనే రాజు నేనే మంత్రి
కిన్నెర	(6525600)	ఫిదా
కామేశ్వరి	(6525600)	జయ జానకి నాయక, లై
శ్రీకాంతి	(6641030)	డర్టీ గేమ్స్
శ్రీ వెంకటేశ్వర	(2565566)	లై
వెంకటేశ్వర	(2565566)	జయ జానకి నాయక
గోకుల్	(2562482)	లై
పరమేశ్వరి	(2558186)	గౌతమ నంద
ఊర్వశి	(6060999)	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	జయ జానకి నాయక
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	లై
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	నేనే రాజు నేనే మంత్రి
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	ఫిదా
నరసింహ	(2520974)	జయ జానకి నాయక
శ్రీ నరసింహ	(2520974)	వైశాఖం
శంకర		లై
సత్యం		దర్శకుడు
మౌర్య		జయ జానకి నాయక
దుర్గా (మధురవాడ)	(2529966)	జయ జానకి నాయక
తాతా	(తగరపువలస)	జయ జానకి నాయక
	గాజువాక ఏరియా	
కన్య		జయ జానకి నాయక
శ్రీకన్య స్క్రీన్ –1	(2517976)	జయ జానకి నాయక
శ్రీకన్య హెవెన్		దర్శకుడు
మినీ మోహిని		రారండోయ్ వేడుక చూద్దాం..
మోహిని(70 ఎంఎం)	(2517575)	జయ జానకి నాయక
మోహిని(35ఎంఎం)	(2517575)	నక్షత్రం
లక్ష్మి	(2517034)	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీకాంత్	(2517034)	నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)	(2587445)	జయజానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి
అరుణ (పెదగంట్యాడ)		జయజానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి
లిఖిత (శ్రీహరిపురం)		జయ జానకి నాయక
విశేష్		దండుపాళ్యం–2
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		జయజానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి
బాలాజీ స్క్రీన్ 2		ఫిదా
బాలాజీ స్క్రీన్ 3		దర్శకుడు
	అనకాపల్లి	
షిర్డిసాయి	(324333)	లై
పర్తిసాయి	(324333)	ఫిదా
శ్రీసత్య	(222335)	లై
రాజా		జయ జానకి నాయక
సత్యనారాయణ		జయ జానకి నాయక
వెంకటేశ్వర (రామకృష్ణ)		నిన్ను కోరి
రామచంద్ర		నేనే రాజు నేనే మంత్రి

విశాఖనగరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


మార్చ్‌ఫాస్ట్ ను తిలకిస్తున్న రైల్వే డీఆర్ఎం


గౌరవవందనం స్వీకరిస్తున్న పోర్ట్ ఛైర్మన్ కృష్ణబాబు


ఇగ్నో కార్యాలయంలో జెండా ఎగురవేసిన డైరెక్టర్ రాజారావు


బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న నాగేంద్ర


బంగ్లాలో జెండా ఎగురవేసిన టీఎస్ఆర్


స్వాతీ ప్రమోటర్స్ కార్యాలయంలో గౌరవవందనం చేస్తున్న కృష్ణారెడ్డి


డీసీఐ కార్యాలయంలో ...


ఈపీడీసీఎల్ కార్యాలయంలో మాట్లాడుతున్న సిఎండి


పట్టణంలోని డీఏవీ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఎంతగానో అలరించాయి. - న్యూస్ లీడర్, అనకాపల్లి


పాపాహోమ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న జె.సి.పి. రాజేంద్ర కుమార్


వెంకటరమణకు అవార్డు అందజేస్తున్న డిప్యూటీ సిఎం

సమాచార హక్కుచట్టం కార్యకర్త కాండ్రేగుల వెంకటరమణకు ప్రభుత్వ పురస్కారం లభించింది

హెూంమంత్రి చినరాజప్ప వెంకటరమణకు స్వాతంత్ర్యదినోత్సవంలో పురస్కారాన్ని అందజేశారు.

వందనం... అభివందనం



71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ విశాఖ 38వ వార్డు సింగరాయమెట్టలో జరిగిన జెండా పండుగకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీఆర్‌కె డెవలపర్స్ & బిల్డర్స్ అధినేత కర్రి క్రిష్ణంరాజు జెండా ఆవిష్కరణను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన మహనీయుల సేవలను ఎప్పుడూ మరువ రాదని, వారు అనుసరించిన మార్గంలోనే మనందరం పయనించడమే మనం వారికిచ్చే అతిపెద్ద గౌరవమని అన్నారు. కార్యక్రమంలో సింగరాయమెట్ట సంఘం సభ్యులు, పిల్లలకు చాక్లెట్లను పంపిణీచేశారు.


స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పీఎఫ్ ఆఫీసులో మాట్లాడుతున్న రీజనల్ కమీషనర్ టి. ఇందిర

వాయిదాపడిన చైతూ యుద్ధం శరణం

ఏం జరిగిందో ఏమో.. ఆగస్టు 24కు అనుకున్న అక్కినేని నాగచైతన్య సినిమా 'యుద్ధం శరణం' ఆ తేదీ నుంచి వాయిదా పడిపోయింది. ఈ చిత్రాన్ని రెండు వారాలు ఆలస్యంగా సెప్టెంబరు 8న రిలీజ్ చేయాలని ఫిక్సయ్యారు. ఆగస్టు చివరి వారంలో 'అర్జున్ రెడ్డి' తప్ప వేరే సినిమా ఏదీ లేదు. ఆ సినిమాకు క్రేజ్ ఉన్నప్పటికీ దాన్ని మరీ పెద్ద పోటీగా ఏమీ భావించాల్సిన పని లేదు. చైతూ సినిమా వస్తే అదే ప్రేక్షకులకు ఫస్ట్ ఛాయిస్ అవుతుంది. అయినా మంచి డేటును ఎందుకు వదిలేస్తున్నారో ఏమో మరి. బహుశా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి ఆ సమయానికి సినిమా రిలీజ్ చేయడం కష్టమవుతుందని భావిస్తున్నట్లు చెబుతున్నారు. సెప్టెంబరు తొలి వారంలో బాలయ్య 'పైసా వసూల్' వస్తుండగా.. రెండో వారంలో మంచు మనోజ్ 'ఒక్కడు మిగిలాడు'.. నారా రోహిత్ 'బాలకృష్ణ?డు' షెడ్యూల్ అయి ఉన్నాయి. ఇందులో మనోజ్ సినిమా పక్కా. రోహిత్ మూవీ డౌట్ అంటున్నారు. 'యుద్ధం శరణం'పై మంచి అంచనాలే ఉన్న నేపథ్యంలో 'ఒక్కడు మిగిలాడు'కు ఇబ్బందే. ఆగస్టు 24 నుంచి 'యుద్ధం శరణం' వెళ్లిపోవడం 'అర్జున్ రెడ్డి'కు తీపి కబురే. ఇప్పటికైతే వేరే చెప్పుకోదగ్గ సినిమాలేవీ ఆ ఆ వీకెండ్ కు షెడ్యూల్ అయి లేవు. ఇప్పటికే యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ చిత్రం సోలోగా రిలీజ్ అయితే మంచి ఓపెనింగ్స్ తెచ్చుకునే అవకాశముంది. 25న 'అర్జున్ రెడ్డి' రాబోతుండగా.. ముందు రోజు తమిళ డబ్బింగ్ మూవీ 'వివేకం' వస్తుంది. దాని వల్ల 'అర్జున్ రెడ్డి'కి వచ్చిన ఇబ్బందేమీ లేదు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 8099492993